





మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక

www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 53 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 26 ఫిబ్రవరి 2026 | వెల : 2-00

# పునాదీ నాదే..
# పూర్తి చేసేదీ నేనే



- వెలిగొండకు జులై నాటికి శ్రీశైలం నీళ్లు తెస్తాం : సీఎం చంద్రబాబు ప్రకటన
- రూ.436 కోట్లతో వెలిగొండ ఫీడర్ కాలువ ఆధునికీకరణకు శ్రీకారం
- ఐదేళ్లలో వైకాపా ఖర్చు పెట్టింది రూ.500 కోట్లే
- ప్రాజెక్టు కట్టకుండానే జాతికి అంకితమంటూ జగన్ దొంగనాటకాలని ధ్వజం

ఒంగోలు/అమరావతి, స్వర్ణసాగరం

'సుమారు 30 ఏళ్ల క్రితం మార్కాపురంలో పర్యటించా. ఇక్కడ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, శ్రీశైలం నీళ్లు అందించాలని కోరారు. 1996 మార్చి 5న వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించా. వచ్చే జులైలో ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పూర్తికాని ప్రాజెక్టును 2024 మార్చిలో జాతికి అంకితం చేస్తున్నట్లు అప్పటి సీఎం జగన్ దొంగ నాటకమాడారని ఎద్దేవా చేశారు. మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లె సమీపంలో రూ.436 కోట్లతో చేపట్టనున్న వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ ఆధునికీకరణ పనులకు బుధవారం సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం సొరంగంలో జరుగుతున్న పనులను దృశ్య మాధ్యమం ద్వారా పరిశీలించి, ఇంజినీర్లతో మాట్లాడారు. ప్రాజెక్టు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కాపురంలో నిర్వహించిన బహిరంగసభలో ప్రసంగించారు. ప్రధానాంశాలివీ.. పేదలకు దన్నుగా నిలవడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చేయూతనివ్వడమే లక్ష్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం, పోలవరం, మదనపల్లె జిల్లాలను ఏర్పాటు చేశాం. గతేడాది హంద్రీనీవా ప్రాజెక్టుపై దృష్టి సారించాను.


2



## ఇజ్రాయెల్ బాధను భారత్ అనుభవిస్తోంది

- హమాస్ దాడిపై ప్రధాని మోదీ
- అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడి అమానుషమైనది
- 1.4 బిలియన్ భారతీయుల తరపున నేను సంతాపం తెలియజేస్తున్నాను
- ఇజ్రాయెల్ బాధను భారత్ అనుభవిస్తోంది
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటంలో మేము మీతో ఉన్నాం అని హామీ

2



## న్యాయ వ్యవస్థను మసకబార్చే ప్రయత్నం సహించం

- 8వ తరగతి కొత్త పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'పాఠం చేర్చడంపై సీరియస్
- సుమోటోగా స్వీకరిస్తామన్న సీజేఐ
- ఆ అంశాలను తొలగిస్తామన్న ఎన్‌సీఈఆర్‌టీ



## ఉగ్రవాదం పెనుముప్పు!

- దానిపై పోరులో రాజీ లేదు: మోదీ
- భారత్, ఇజ్రాయెల్‌ది ఒకే వైఖరి
- ఆ దేశానికి దన్నుగా నిలుస్తాం
- గాజా శాంతి చర్చలకు మద్దతు
- ఇజ్రాయెల్ పార్లమెంటు కెనెసెట్‌లో ప్రధాని ప్రసంగం

2

## ఎఫ్ఐఆర్ నమోదు చేయరేం!

- అజిత్ విమాన ప్రమాదంపై ఎన్సీపీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్
- ఎమ్మెల్యేలం వెళ్లి డిమాండ్ చేసినా పోలీసులు పట్టించుకోలేదు
- దాంతో మా అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి
- విమాన సంస్థ వీఎస్ఆర్‌కు టీడీపీ నేతలతో వ్యాపార లింకులు
- వీటన్నింటిపైనా లోతుగా దర్యాప్తు జరగాలని డిమాండ్

2



## యూకే ప్రయాణం.. భారతీయులకు ఈ-వీసా తప్పనిసరి




2

# జాబ్ మేళాలతో
# లక్ష ఉద్యోగాలు



- 22 క్లస్టర్ల ద్వారా పరిశ్రమల విస్తరణ, ఉపాధి
- నైపుణ్యాభివృద్ధి శిక్షణతో 40 వేల మందికి కొలువులు
- మార్చినాటికి నైపుణ్యం పోర్టల్ : శాసనసభలో మంత్రి లోకేశ్

అమరావతి, స్వర్ణసాగరం

'రాష్ట్రంలో ఇంతవరకు 1,587 జాబ్‌మేళాలు నిర్వహించి 1,08,747 మందికి ఉద్యోగాలిచ్చాం. నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్, సీడ్ యాప్ ద్వారా 74 వేల మందికి శిక్షణ ఇచ్చాం. అందులో 40 వేల మంది ఉద్యోగావకాశాలు కల్పించాం. వైకాపా ప్రభుత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉద్యోగులు వారి పార్టీ పనులు చేశారని, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించలేదని సభ్యులు పేర్కొన్నారు. వీటిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం' అని మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. బుధవారం శాసనసభ ప్రశ్నోత్తరాల్లో సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, బుచ్చయ్య

- మిగతా3లో

# అధైర్య పడొద్దు..
# వచ్చేది మన ప్రభుత్వమే



- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు వైఎస్ జగన్ భరోసా
- టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలి
- పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలి
- కష్టాలు ఎల్లకాలం ఉండవు.. అందరికీ మంచి జరుగుతుంది
- చంద్రబాబు ప్రభుత్వ తీరు దారుణం
- కష్టకాలంలో కార్యకర్తలకు నేతలు అండగా నిలవాలని పిలుపు

కడప/అమరావతి, స్వర్ణసాగరం

'ఎవరూ అధైర్య పడొద్దు.. మంచి రోజులు వస్తాయి.. సమస్యలు శాశ్వతం కాదు.. వచ్చేది మన ప్రభుత్వమే.. అప్పుడు అందరికీ మంచి జరుగుతుంది' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. కష్టాలు ఎల్లకాలం ఉండవని, ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలోని భాకరాపురం క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులతో మమేకమయ్యారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ.. బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ ధైర్యం

- మిగతా3లో

# ఉగ్రవాదం పెనుముప్పు!

స్వర్ణసాగరం జెరూసలెం:

ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ సమూలంగా అంతం చేయడమే భారత్ లక్ష్యం. ఈ విషయంలో భారత్, ఇజ్రాయెల్‌ది ఒకే వైఖరి. ఎవరేమన్నా, ఎన్ని చెప్పినా ఉగ్రవాదం ఏవిధంగానూ సమర్ధనీయం కాదు. ఈ విషయంలో మరో మాటకు తావు లేదు. ఇజ్రాయెలీలపై హమాస్ పాల్పడ్డ ఆటవిక దాడి తాలూకు బాధను భారతీయులందరమూ అనుభవించాం. ఇజ్రాయెలీ సోదరుల అంతులేని ఆవేదనను మేమంతా పంచుకున్నాం. ఎందుకంటే ఉగ్రవాదం తాలూకు నొప్పిని భారత్ చాలాకాలంగా అనుభవిస్తూ వస్తోంది. రక్షణ, వ్యవసాయ, వాణిజ్య తదితర రంగాల్లో ఇరుదేశాల భాగస్వామ్యం మున్ముందు మరింత బలోపేతం చేసుకుంటాం. అంతేగాక భారత్, ఇజ్రాయెల్, యూఏఈ, అమెరికాలతో కూడిన 'మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్', 'ఐ2యూ2 ఫ్రేమ్‌వర్క్'ల్లో కూడా మరింత చురుగ్గా భాగస్వాములం అవుతాం. ఉగ్రవాదం ఏ మూలన, ఏ రూపంలో ఉన్నా ప్రపంచమంతటికీ అది పెను ముప్పేనని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. "ఉగ్రవాదంపై పోరులో రాజీ పడే ప్రసక్తే లేదు. దాన్ని అన్ని రూపాల్లోనూ సమూలంగా అంతం చేయడమే భారత లక్ష్యం. ఈ విషయంలో భారత్, ఇజ్రాయెల్‌లది ఒకే వైఖరి" అని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ఆయన బుధవారం ఆ దేశ పార్లమెంటు కెనెసెట్‌లో ప్రసంగించారు. కెనెసెట్ సభ్యులంతా గౌరవ సూచకంగా లేచి నిలబడి మరీ మోదీని స్వాగతించారు. 'మోదీ', 'మోదీ' అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, "ఉగ్రవాదం సమాజాలనే అస్థిరపరుస్తుంది. అభివృద్ధికి విఘాతంగా మారుతుంది. విశ్వాసాన్ని రూపుమాపుతుంది. అలాంటి ఉన్మాద భూతంపై పోరులో ద్వంద్వ ప్రమాణాలు పనికిరావు. దాన్ని రూపుమాపాలంటే ప్రపంచ స్థాయిలో పూర్తి సమన్వయంతో కూడిన ప్రయత్నాలు తప్పనిసరి" అని కుండబద్దలు కొట్టారు. పశి?చమాసియాలో శాంతి సాధనకు ఉద్దేశించిన గాజా శాంతి చర్చలకు సంపూర్ణ మద్దతు పలికారు.

చిరకాల మిత్ర దేశమైన ఇజ్రాయెల్‌కు భారత్ ఈ విషయంలో పూర్తిగా దన్నుగా నిలుస్తుందని ప్రకటించారు. గాజా శాంతి చర్చలు పశి?చమాసియా అంతటా సుస్థిర, చిరకాల శాంతికి బాటలు పరుస్తాయని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. ఐరాస ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రయత్నాలు పాలస్తీనా సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాయన్న నమ్మకం తనకుందన్నారు. "శాంతిమార్గం అంత సులువైనది కాదు. అయితే సదుద్దేశంతో కూడిన ప్రయత్నాలకు తెలివిడి, ధైర్యం, మానవత్వం తోడైతే విజయం సునిశి?చతం" అని పేర్కొన్నారు.

పశి?చమాసియాలో శాంతి కోసం కొన్నేళ్ల క్రితం ఇజ్రాయెల్ 'అబ్రహం అకార్డ్స్'పై సంతకం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేశారు. "ఇజ్రాయెల్ చేపట్టిన ఆ చర్య దశాబ్దాల పాటు అట్టుడికిన పశి?చమాసియాలో కొత్త ఆశలకు నాంది పలికింది. నాటినుంచి ఈ ప్రాంతంలో పరిస్థితులు అనూహ్యంగా మెరుగుపడ్డాయి" అంటూ హర్షం వెలిబుచ్చారు. ఇజ్రాయెల్ ధైర్యసాహసాలు, దశాబ్దాలుగా ఆ దేశం సాధిస్తున్న ఘన విజయాలంటే భారత్‌లో అందరికీ గొప్ప ఆరాధనా భావముందని చెప్పారు. ఇరుదేశాల నడుమ 2,000 ఏళ్లకు పైగా సన్నిహిత బంధాలున్నాయని గుర్తు చేశారు.

**హమాస్ దాడితో మేమూ ఆక్రోశించాం**

2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్ర సంస్థ జరిపిన పాశవిక దాడిలో భారీ సంఖ్యలో ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోవడం భారతీయులందరినీ కలచివేసిందని ప్రధాని అన్నారు. "వారి కుటుంబీకులకు తనతో పాటు భారతీయులందరి తరఫునా ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. ఎవరేమన్నా, ఎన్ని చెప్పినా ఉగ్రవాదం ఏ విధంగానూ సమర్ధనీయం కాదు. ఈ విషయంలోమరో మాటకు తావు లేదు. ఇజ్రాయెలీలపై హమాస్ పాల్పడ్డ ఆటవిక దాడి తాలూకు బాధను భారతీయులందరమూ అనుభవించాం. ఇజ్రాయెలీ సోదరులు అంతులేని ఆవేదనను మేమంతా పంచుకున్నాం. ఎందుకంటే ఉగ్రవాద తాలూకు నొప్పిని భారత్ చాలాకాలంగా అనుభవిస్తూ వస్తోంది. ముంబై ఉగ్ర దాడుల్లో భారతీయులతో పాటు పలువురు ఇజ్రాయెలీ సోదరులు కూడా నిష్కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఈ బాధాకర క్షణాల్లోనూ, ఇకముందు కూడా ఇజ్రాయెల్‌కు భారత్ అన్ని విషయాల్లోనూ పూర్తిస్థాయిలో అండగా, వెన్నుదన్నుగా నిలుస్తుంది" అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో పాటు సభ్యుల హర్షధ్వానాల నడుమ మోదీ ప్రకటించారు. "ఆర్థిక, సాంకేతిక రంగాల్లో భారత్ అపార ప్రగతి సాధిస్తోంది. ఇన్నొవేషన్లు, టెక్నాలజీ నాయకత్వ రంగాల్లో ఇజ్రాయెల్‌కు తిరుగు లేదు. కనుక పలు రంగాల్లో ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంటాం. త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటాం" అని వెల్లడించారు. భారత్, ఇజ్రాయెల్, యూఏఈ, అమెరికాలతో కూడిన "మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్', 'ఐ2యూ2 ఫ్రేమ్‌వర్క్'ల్లో కూడా మరింత చురుగ్గా భాగస్వాములం అవుతామన్నారు.

**రెడ్‌కార్పెట్ స్వాగతం**

అంతకుముందు ప్రధాని మోదీకి ఇజ్రాయెల్‌లో రెడ్‌కార్పెట్‌తో ఘనస్వాగతం లభించింది. టెల్ అవీవ్‌లోని బెన్ గురియన్ విమానాశ్రయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన భార్యతో కలిసి మోదీకి స్వయంగా స్వాగతం పలకడం విశేషం. 'ప్రియమైన మిత్రునికి స్వాగతం' అంటూ మోదీని ఆయన ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. భారత ప్రధానికి స్వాగతం పలకడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఆయనతో తనకు వ్యక్తిగతంగా కూడా అతి సన్నిహిత బంధముందని అనంతరం ఎక్స్ పోస్టులో నెతన్యాహు గుర్తు చేసుకున్నారు.

తనకు లభించిన ఘనస్వాగతం పట్ల మోదీ హర్షం వెలిబుచ్చారు. అనంతరం విమానాశ్రయంలోనే నేతలిద్దరూ భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు పశి?చమాసియాలో తాజా పరిస్థితులు తదితరాలపై లోతుగా చర్చించారు. నెతన్యాహుతో భేటీ అద్భుతంగా సాగిందని మోదీ పేర్కొన్నారు. వ్యవసాయం, టెక్నాలజీ, నీటి నిర్వహణతో పాటు పలు అంశాల్లో పరస్పర సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. గురువారం వారిద్దరూ మరో దఫా భేటీ కానున్నారు. ఆ సందర్భంగా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగే అవకాశముంది. గత తొమ్మిదేళ్లలో ఇజ్రాయెల్‌లో మోదీకి ఇది రెండో పర్యటన.

**మోదీకి అత్యున్నత పురస్కారం**


ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం 'స్పీకర్ ఆఫ్ ద కెనెసెట్ మెడల్' దక్కింది. ఆ దేశ పార్లమెంటు 'కెనెసెట్' అందజేసే ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న తొలి భారత ప్రధాని ఆయనే. కెనెసెట్ స్పీకర్ అమీర్ ఒహానా మోదీకి ఆ మెడల్‌ను ప్రదానం చేశారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆయనకు ఈ పురస్కారం అందజేసినట్టు పేర్కొన్నారు. 2018లో పాలస్తీనా కూడా మోదీకి తమ అత్యున్నత పౌర పురస్కారం 'గ్రాండ్‌కాలర్ ఆఫ్ ద స్టేట్ ఆఫ్ పాలస్తైన్' అందజేసింది. ఆ రెండు శత్రు దేశాల నుంచీ అత్యున్నత పురస్కారాలు అందుకుతున్న అరుదైన నాయకునిగా మోదీ నిలిచారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన తొలి భారత ప్రధాని కూడా ఆయనే.

**'మోదీ హగ్' ప్రపంచ ప్రసిద్ధం!**

కెనెసెట్‌లో మోదీని ఆహ్వానిస్తూ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్వాగతోపన్యాసం చేశారు. 'మోదీ నా మిత్రుడు మాత్రమే కాదు, ప్రియమైన సోదరుడు కూడా' అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. "ప్రపంచ వేదికలపై మోదీ గొప్ప నేతగా వెలుగుతున్నారన్నారు. ముఖ్యంగా 'మోదీ కౌగిలి' చాలా ప్రత్యేకమైనది. అది ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందింది" అంటూ చమత్కరించారు! "ఇజ్రా యెల్‌లో మోదీ గత పర్యటన సందర్భంగా ఇద్దరమూ మధ్యధరా సముద్ర తీరంలో విహరించాం. చెప్పు లు విడిచి నీళ్లలో నడుద్దామా అని మోదీని అడిగాను. మేమిద్దరం నీళ్లలో నడవలేదు గానీ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో అద్భుతాలు చేస్తూ వస్తున్నాం. వర్తకాన్ని రెండింతలు, సహకారాన్ని మూడింతలు, అవగాహ నను నాలుగింతలు పెంచాం" అన్నారు.

# న్యాయవ్యవస్థను మసకబార్చే ప్రయత్నం సహించం

స్వర్ణసాగరం న్యూఢిల్లీ




దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థలో అవినీతి అత్యధికమవుతోందంటూ 8వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకంలో "న్యాయవ్యవస్థలో అవినీతి"అనే అంశాన్ని జాతీయ విద్యా పరిశోధనా శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్‌టీ) చేర్చడంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. న్యాయస్థానాల్లో అవినీతి, పెండింగ్ కేసులు, న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్ల తదితరాలతో కొత్త పుస్తకం రూపొందించారని సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీలు న్యాయస్థానంలో ప్రస్తావించడంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థకు తక్కువచేసేలా పాఠ్యపుస్తకంలో వ్యాఖ్యానాలు ఉన్నాయని, ఈ అంశాన్ని తక్షణం విచారణకు స్వీకరించాలని లాయర్లు చేసిన అభ్యర్థనను సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీల ధర్మాసనం పరిశీలించింది. పాఠ్యపుస్తకంలోని ఆ చాప్టర్‌లో 'న్యాయమూర్తులు కోర్టులోనేకాదు వాటి వెలుపల సైతం నైతిక నియమావళికి కట్టుబడి ఉండాలి'అని హితబోధ చేస్తూ వ్యాఖ్యానాలు పొందుపరచడంపై సీజేఐ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "న్యాయవ్యవస్థను, న్యాయవ్యవస్థ సమగ్రతను మసకబార్చే ఎలాంటి ప్రయత్నాన్ని అయినా మేం అనుమతించబోం. ఈ విషయాన్ని సుమోటో స్వీకరిస్తాం. న్యాయవ్యవస్థను అపకీర్తిపాలుజేసే చర్యలను అడ్డుకుంటా"అని వ్యాఖ్యానించారు.

**చాలా కాల్స్, మెసేజ్‌లు వస్తున్నాయి..**

"ఈ పాఠం విషయం తెల్సి నాకు బార్ నుంచి బెంచ్‌దాకా పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదుల నుంచి నాకు అనేక ఫోన్ కాల్స్, మెసేజ్‌లు వస్తున్నాయి. అవినీతి అనేది ఒక్క న్యాయవ్యవస్థలోనే ఉందా? ఇంకా ఏ వ్యవస్థలోనూ లేదా?. ఇటువంటి బోధనల వలన చిన్నారుల్లో న్యాయవ్యవస్థపై గౌరవం పోతుంది" అని సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సూమోటోగా వెంటనే స్వీకరించాలని సిబల్ కోరగా సీజేఐ "ఈ ఒక్కరోజు ఆగండి. ఈ విషయంలో యావత్ న్యాయవ్యవస్థ ఆందోళన వ్యక్తంచేస్తోంది. న్యాయవ్యవస్థలో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ తమ అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఈసమస్యను ఎలా ఎదుర్కోవాలో తమకు బాగా తెలుసని, ఈవ్యవహారంపై ఇప్పటికే సూమోటాగా కేసును నమోదుచేయాలని ఆదేశించా"అని సీజేఐ తెలిపారు. "ఉద్దేశపూర్వకంగా పా ఠ్యాంశాన్ని చేర్చినట్లుగా ఉంది. పక్కా ప్రణాళికతో, వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఇంతకుమించి మేం వ్యాఖ్యానించబోం. ఏదేమైనా ఇలాంటి కీలక అంశాన్ని కోర్టు దృష్టికి తెచ్చినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నా"అని లాయర్లతో సీజేఐ అన్నారు.

**మేము చాలా బాధపడ్డాం**

"న్యాయవ్యవస్థను అవమానకర రీతిలో చిత్రించిన కొత్త పాఠ్యాంశాన్ని చూసి మేం చాలా కలత చెందాం"అని న్యాయవాదులు సింఘ్వీ, సిబల్ ధర్మాసనం ఎదుట చెప్పారు. "న్యాయవ్యవస్థలో అవి నీతి ఉందంటూ విద్యార్థులకు బోధించడం అత్యంత ఆందోళన కలిగించే అంశం"అని సిబల్ అన్నారు. "పాఠ్యపుస్తకంలోని అంశాలు రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణ సూ త్రాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి"అని జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ ఆందోళన వ్యక్తం చేశారు. సీజేఐ వ్యాఖ్యలను కేంద్ర మాజీ న్యాయ శాఖ మంత్రి అశ్వినీ కుమార్ స్వాగతించారు.

**యూటర్న్ తీసుకున్న ఎన్‌సీఈఆర్‌టీ**

సర్వోన్నత న్యాయస్థానం సహా పలు హైకోర్టుల జడ్జీలు, న్యాయవాదులు, పలు వర్గాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవడంతో ఎన్‌సీఈఆర్‌టీ తన నిర్ణయాన్ని వెనక్కితీసుకుంది. తమ వెబ్‌సైట్ నుంచి వివాదాస్పద పాఠ్యపుస్తకాన్ని తొలగించింది. వివాదాస్పద అంశాలను తొలగించాలని భావిస్తోంది. ఇప్పటికే పుస్తకాల ముద్రణ పూర్తయినప్పటికీ వాటిని తొలగించి మళ్లీ కొత్తగా ముద్రించాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ పాఠ్యాంశాన్ని బోధించాలా వద్దా అనే విషయంపై తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని ఢిల్లీలోని పలు పాఠశాలల యాజమాన్యాలు బుధవారం వెల్లడించాయి. ఈ పాఠ్యాంశాన్ని రచించిన విషయ నిపుణులను రప్పించి అసలు వీటికి తుది అనుమతులు ఇచ్చిందెవరు అనేది తేల్చేందుకు ఎన్‌సీఈఆర్‌టీ అంతర్గత సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఎన్‌సీఈఆర్‌టీ చైర్మన్ దినేశ్ ప్రసాద్ సాక్లానీ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పాఠ్యాంశంపై మోదీ సర్కార్ సైతం అసంతృప్తిగా ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సుప్రీంకోర్టులో సుమారు 81 వేలు, హైకోర్టుల్లో 62.40 లక్షలు, జిల్లా, సబార్డినేట్ కోర్టులో ఏకంగా 4.70 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో అవినీతి మేటవేసిందని, జడ్జి పోస్టుల భర్తీ సవ్యంగా జరగకపోవడంతో సమస్యలను ఎదుర్కొంటోందని ఆ పాఠ్యాంశంలో పొందుపరిచిన విషయం విదితమే.

## ఇజ్రాయెల్ బాధను భారత్ అనుభవిస్తోంది'

స్వర్ణసాగరం జెరూసలేం

ఇజ్రాయెల్ స్వాతంత్ర్యం తర్వాత ఒకే రోజులో జరిగిన అత్యంత ఘోరమైన దాడిగా నిలిచిన హమాస్ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. హమాస్ 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ భూభాగం, సముద్రం, గగనతలం నుంచి సమన్వయ దాడి జరిపింది. ఈ దాడిలో సుమారు 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు, సైనికులు ప్రాణాలు కోల్పోయారు. తాజా ఇజ్రాయెల్ పర్యటనలో మోదీ హమాస్ దాడి గురించి ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెసెట్)లో ప్రసంగించారు. అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడి అమానుషమైనది. 1.4 బిలియన్ భారతీయుల తరఫున నేను సంతాపం తెలియజేస్తున్నాను. ఇజ్రాయెల్ బాధను భారత్ అనుభవిస్తోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటంలో మేము మీతో ఉన్నాం అని హామీ ఇచ్చారు. ముంబైలో జరిగిన 26/11 ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ..'భారతదేశానికి కూడా ఇలాంటి గాయాలు ఉన్నాయి. ఉగ్రవాదం ఎంతటి విషాదాన్ని మిగులుస్తుందో మాకు తెలుసన్నారు. ఈ ప్రసంగం ద్వారా మోదీ, ఉగ్రవాదం ఒక దేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి ముప్పుగా అభివర్ణించారు. ఉగ్రవాదం ఎక్కడైనా జరిగితే, అది మానవత్వంపై దాడి చేసినట్లేనని స్పష్టం చేశారు

## యూకే ప్రయాణం..
## భారతీయులకు ఈ-వీసా తప్పనిసరి

యూకేలో కొత్త డిజిటల్ వీసా (జఆయి) వ్యవస్థ నేటి నుంచి అమల్లోకి వచ్చింది. సంప్రదాయ వీసాల స్థానంలో ఈ-వీసా (జుశ్రీవశిఊశీఅఱష జఆయి)లను అందుబాటులోకి తెచ్చారు. యూకేకు వెళ్లే భారతీయులు ఇకమీదట ఈ-వీసా కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఇమిగ్రేషన్ స్టేటస్‌కు సంబంధించిన షేర్ కోడ్ ఉంటుంది. దీన్ని ఉద్యోగ సంస్థలు, యజమానులు తదితరులతో పంచుకునే అవకాశం కల్పించారు. ఈ కొత్త పద్ధతిలో పేపర్ ఆధారిత వీసా స్టిక్కర్ల స్థానంలో డిజిటల్ వీసాలను అమలు చేయనున్నారు. డిజిటల్ వ్యవస్థ అయినప్పటికీ.. బయోమెట్రిక్ నమోదు కోసం వీసాదారులు దరఖాస్తు కేంద్రానికి వెళ్లాల్సిందే. అయితే, ప్రాసెసింగ్ సమయంలో పాస్‌పోర్టును అక్కడే వదిలి వెళ్లాల్సిన అవసరం మాత్రం ఉండదు. ఈ-వీసా లేదా ఇతర దస్త్రాలు లేకుంటే విమానయాన సంస్థలు ప్రయాణికులను అడ్డుకునే అవకాశం ఉంటుంది. ఈ-వీసాను పోగొట్టుకోవడం, తస్కరించడం లేదా మార్పు చేసే అవకాశం ఉండదని, వీసాదారులు ఇమిగ్రేషన్‌ను వేగంగా, సురక్షితంగా నిర్ధరించుకునే వీలుకలుగుతుందని బ్రిటన్ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుత ఇమిగ్రేషన్ స్థితిలో మార్పులు చేయడం కూడా సాధ్యం కాదన్నారు. బ్రిటన్ సరిహద్దు, ఇమిగ్రేషన్ వ్యవస్థను పూర్తి స్థాయిలో నవీకరించడంలో భాగంగా ఈ-వీసా విధానాన్ని గతేడాది ప్రారంభించారు. నేటి నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చింది.

# ఎఫ్ఐఆర్ నమోదు చేయరేం!



స్వర్ణసాగరం ముంబై

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మ రణానికి కారణమైన విమాన ప్రమాద ఉదంతంపై అను మానాలు నానాటికీ బలపడుతున్నాయని ఎన్సీపీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ అన్నారు. ఆ దుర్ఘటనపై కేసు నమోదు చేయడానికి ముంబై పోలీసులు నిరాకరించడమే ఇందుకు తాజా నిదర్శనమని ఆయన చెప్పారు. ఈ ఉదంతా నికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, యంత్రాంగం ఎవరినో కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు బుధవారం ఎక్స్‌లో రోహిత్ పలు పోస్టులు పెట్టారు. "అజిత్ ప్రయాణించిన లియర్‌జెట్ 45 (వీటీ--ఎస్ఎస్కే) విమానం సొంతదారైన వీఎస్ఆర్ వెంచర్స్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని డీజీసీఏ మంగళవారం తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. దాంతో ఈ ఉదంతంపై కేసు నమోదు చేసి ఎఫ్ఐ ఆర్ దాఖలు చేయాల్సిందిగా సహచర ఎమ్మెల్యేలు అమోత్ మిత్కరీ, సందీప్ క్షీర్‌సాగర్, నేను మెరైన్ డ్రైవ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి డిమాండ్ చేశాం. కానీ ఎఫ్ ఐఆర్ నమోదుకు పోలీసులు నిరాకరించారు. లాంఛ నంగా మా ఫిర్యాదును స్వీకరించడంతో సరిపెట్టారు. విమా న ప్రమాదంపై మాకిప్పటికే ఉన్న అనుమానాలను పోలీ సుల తీరు మరింత బలపరుస్తోంది" అని పేర్కొన్నారు. అజి త్ విమాన ప్రమాదంపై ఎఫ్ఐఆర్ దాఖలుకు డిమాండ్ చేసే ందుకు గురువారం ఉదయం బారామతి పోలీస్ స్టేషన్ కు వెళ్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రోహిత్ ఫిర్యాదు ను దర్యాప్తు నిమిత్తం సీఐడీకి పంపినట్టు పోలీసులు తెలి పారు.

**వెనకేసుకొచ్చిన వైమానిక మంత్రి**

వీఎస్ఆర్ వెంచర్స్‌కు క్లీన్‌చిట్ ఇచ్చేందుకు డీజీసీఏ తొలుత ప్రయత్నించిందంటూ రోహిత్ ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా వీఎస్ఆర్ సంస్థను వెనకేసుకొచ్చారని ఆయన ఆరోపించారు. విమానంలో భద్రతా లోపాలేవీ లేవని, అన్ని పరీక్షల తర్వాత దానికి డీజీ సీఏ అనుమతులిచ్చిందని చెప్పారని గుర్తు చేశారు. "ఆ విమానంలో లోపాలున్నట్టు ఇప్పుడు డీజీసీఏ చెబుతోంది. అయినా అనుమతులిచ్చిందంటే ఇందులో ఆ సంస్థ తప్పు కూడా ఉన్నట్టే" అంటూ దుయ్యబట్టారు. వీఎస్ఆర్ సంస్థకు చెందిన నాలుగు విమాన సర్వీసులను తక్షణం నిలిపే యాలని డీజీసీఏ మంగళవారం ఆదేశించడం తెలిసిందే. ఇది తమ పోరాటానికి లభించిన పాక్షిక విజయమని రోహిత్ అన్నారు. "కానీ వీఎస్ఆర్ తప్పిదాలకు మా నాయకుడు బలయ్యారు. ఏదో ఒకనాటికి అజిత్ కచ్చితంగా ముఖ్యమంత్రి అయ్యేవారు" అని ఆవేదన వెలిబుచ్చారు. వీఎస్ఆర్‌కు చెందిన ఇతర విమాన సర్వీసులను ఎందుకు కొనసాగి స్తున్నారని డీజీసీఏను ప్రశ్నించారు. వాటన్నింటినీ తక్షణం నిలిపేయాలని డిమాండ్ చేశారు.

**రామ్మోహన్ రాజీనామా చేయాల్సిందే**

వీఎస్ఆర్ వెంచర్స్‌కు ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలతో సన్నిహిత వ్యాపార సంబంధాలున్నాయని రోహిత్ పవార్ ఆరోపించారు. వీటన్నింటిపైనా లోతుగా దర్యాప్తు జరగాలన్నారు. పౌర విమాన యాన మంత్రి రామ్మోహన్‌నాయుడుది కూడా అదే పార్టీ అని గుర్తు చేశారు. ఆయన రాజీనామా చేసి తీరాల్సిందేనని పునరుద్ఘాటించారు. అందుకోసం ఒత్తిడి తెస్తూనే ఉంటానని రోహిత్ స్పష్టం చేశారు. "అంతేగాక వీఎస్ఆర్ వెంచర్స్ యజమానిపై తక్షణం కేసు నమోదు చేయాలి. డీజీసీఏలోని సంబంధిత అధికారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలి. అజిత్ ప్రయాణించిన విమానం ఫిట్‌గా ఉందని మహా రాష్ట్రకు చెందిన వైమానిక సమన్వయ కంపెనీ 'యారో' తప్పుడు ధ్రువీకరణకు పాల్పడింది. అంతేగాక ప్రమాదం జరిగిన రోజు వాతావరణ పరిస్థితులు విమాన ప్రయాణానికి అనువుగా ఉన్నాయని కూడా పేర్కొంది. కనుక ఆ కంపెనీపైనా కేసు పెట్టాలి" అని డిమాండ్ చేశారు.

# జాబ్ మేళాలతో లక్ష ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

చౌదరి, యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్‌రాజా, మద్దిపాటి వెంకట్రాజు తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన పలు అంశాలు వెల్లడించారు. వివరాలివీ.. 22 క్లస్టర్ల ఆధారిత వ్యవస్థ ద్వారా అన్ని పరిశ్రమలూ ఏర్పాటు 'ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామనేది మన హామీ. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్లను గుర్తించాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలు జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీ, సిమెంట్, కడప, చిత్తూరు జిల్లాల్లో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ, నెల్లూరులో గ్లాస్, ఏసీలు, ప్రకాశం జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైజస్, స్టీల్ ఇలా...అనేక రకాల క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఒక పరిశ్రమతో పాటు అనుబంధ తయారీ రంగాలను కూడా అదే వ్యవస్థలోకి తీసుకురావాలనేది దీని లక్ష్యం. ఉదాహరణకు ఐఫోన్‌లో డిజైన్, మార్కెటింగ్ మినహా మిగిలిన తయారీ అంతా ఫాక్స్‌కాన్ చేస్తుంది. ఆ ఫోన్‌లో వివిధ విభాగాలను 2వేల మంది సరఫరాదారులు అందిస్తారు. వీరందరినీ ఒకే వ్యవస్థలోకి తీసుకురావడమే క్లస్టర్. భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా గ్లాస్ వినియోగం పెరుగుతుంది. దాని తయారీ యంత్రాలను ఉత్పత్తి చేసే సంస్థలను కూడా ఒకే క్లస్టర్‌లోకి తీసుకువస్తాం. ర్యాపిడ్ ప్రొటోటైపింగ్ డిజైన్ టెస్టింగ్ సెంటర్‌ను తిరుపతి ఐఐటీకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాం. తిరుపతి ఐఐటీలో సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో బీటెక్, ఎంటెక్‌తోపాటు పరిశోధన కోర్సుల ఏర్పాటుకు అక్కడి డైరెక్టర్‌తో మాట్లాడుతున్నాం.

**ఏసీల ఉత్పత్తిలో 50% వాటా ఏపీదే**

భారత్‌లో 100 ఏసీలు ఉత్పత్తవుతుంటే అందులో 50 ఏపీలోనే తయారవుతున్నాయి. పరిశ్రమల శాఖ మంత్రి భరత్ కృషి వల్ల డైకిన్, బ్లూస్టార్, ఎల్‌జీ కంపెనీలు రాష్ట్రంలో మరింతగా విస్తరించనున్నాయి. ఇవన్నీ పూర్తయితే 70% ఏసీలు ఏపీలోనే తయారవుతాయి. హీట్ పంపులు తయారుచేస్తామని పరిశ్రమలు ముందుకొస్తున్నాయి. వాటికి యూరప్‌లో డిమాండ్ ఉంది. వాటి పరీక్షలకు ఖర్చు ఎక్కువని, పరీక్షలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పరిశ్రమ కోరుతోంది. ఇప్పటికే వివిధ పెట్టుబడుల సదస్సులో వచ్చిన 770 ప్రాజెక్టులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం అనుశీలన చేస్తోంది. వారితో ఒప్పందాలు అయ్యాయి. వారు ఏ క్లస్టర్‌లోకి వస్తారు? ఎలాంటి పనివారు కావాలో పరిశీలించి, అందించే ప్రయత్నాలు చేస్తున్నాం

నైపుణ్యం పోర్టల్‌లో ఉద్యోగార్థులను, ఉద్యోగం ఇచ్చేవారిని అనుసంధానిస్తాం. దీనిలో యువత తమ రెజ్యూమ్ తయారు చేసుకోవచ్చు. ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవచ్చు. ఈ పోర్టల్ ద్వారా ఏఐ ఆధారిత ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఆధారిత కోర్సులు చేయొచ్చు. ఏఐ స్కిల్ ఎసెసర్‌తో నైపుణ్యాన్ని సొంతంగా అంచనా వేసుకోవచ్చు. మార్చి నెలాఖరుకు ఈ పోర్టల్ పూర్తిగా సిద్ధమవుతుంది.

**ఇంటర్న్‌షిప్ మెరుగుదలకు కమిటీ**

రాష్ట్రంలో ఇంటర్న్‌షిప్ అవసరమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చెప్పారు. నిజమే. నేను కూడా జి క్యాపిటల్, సింగపూర్ ప్రధాని ఆఫీసు ఇలా మూడు చోట్ల ఇంటర్న్‌షిప్ చేశాను. దాని వల్ల ప్రయోజనమేంటో కాదు అందులో ఇబ్బందులు కూడా తెలుసు. మన బాస్ మనకు సమయం ఇవ్వకపోతే, మెంటార్‌గా ఉండకపోతే ఇంటర్న్‌షిప్ ఉపయోగం ఉండదు. అందుకే ఎమ్మెల్యే వెంకట్రావు నాయకత్వంలో ఐదుగురితో కమిటీ ఏర్పాటు చేద్దాం. ఉపసభాపతి మిగిలిన నలుగురి పేర్లు ఇవ్వాలి. వారి సిఫార్సుల ఆధారంగా ఇంటర్న్‌షిప్ అంశాన్ని మెరుగుపరుద్దాం. నేనొక్కడినే కాదు.. 175 మంది కలిసి అన్ని పనులూ పూర్తి చేద్దాం.

**5 లక్షల మందికి పారా మెడికల్ శిక్షణ**

పారా మెడికల్, నర్సింగ్ కోర్సులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. జపాన్, జర్మన్ భాషల్లో శిక్షణ ఇచ్చాం. 5 లక్షల మందికి శిక్షణ ఇచ్చి విదేశాలకు పంపాలనుకుంటున్నాం. వైకాపా ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ, పార్లమెంట్ నియోజకవర్గానికో స్కిల్ కాలేజి ఏర్పాటు చేస్తామని చెప్పినా చేయలేదు. వారి హయాంలో 2019–24 మధ్య ఎంత మందికి శిక్షణ ఇచ్చారో నివేదిక సమర్పిస్తాం. స్కిల్ శిక్షణ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాం. నైపుణ్య శిక్షణపై సభ్యులు మంచి ప్రశ్నలు అడిగారని, మంత్రి లోకేశ్ చక్కగా సమాధానాలు చెప్పారని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అభినందించారు.

## అధికారం హోదా కాదు... అండగా నిలబడడమే అసలైన నాయకత్వం

### బొజ్జల ఆశయాలకు వారధిగా రావిళ్ల మునిరాజు నాయుడు సేవా ప్రస్థానం

స్వర్ణసాగరం -తొట్టంబేడు

రాజకీయ రంగంలో నాయకులు వస్తూ--పోతూ ఉంటారు. కానీ ప్రజల కష్టాల్లో తోడుగా నిలబడి, సమస్యల పరిష్కారంలో నిబద్ధత చూపిన వారే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారు. అలాంటి అరుదైన నాయకత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్నారు తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజు నాయుడు.

**కష్టాల నుంచి సేవా మార్గం వైపు..**

1977లో బిహార్‌లో సంభవించిన భయానక వరదల్లో సర్వ స్వం కోల్పోయి వలస వచ్చిన నిరుపేద కుటుంబంలో జన్మిం చిన మునిరాజు నాయుడికి కష్టం అంటే పుస్తకాల పాఠం కాదు... జీవితానుభవం. ఆ అనుభవాలే ఆయనలో సేవా స్ఫూర్తిని పెంచాయి. సంపాదన కోసం కాదు... సమాజానికి సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి అడుగు పెట్టిన ఆయన, క్రమంగా ప్రజానాయకుడిగా ఎదిగారు.

**బొజ్జల ఆశయాలకు నడిచే సైనికుడు**

క్రమశిక్షణ, విలువలకు ప్రతీకగా నిలిచిన బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆశయాలు మునిరాజు నాయుడిపై గాఢమైన ముద్రవేశాయి. ఆ మార్గదర్శకత్వాన్ని ఆచరణలో పెట్టుకుంటూ, ప్రస్తుత శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి విశ్వసనీయ సహచరుడిగా, బలమైన అండగా నిలు స్తున్నారు. బొజ్జల కుటుంబం చేపట్టిన అభివృద్ధి యజ్ఞంలో ఆయన కీలక భూమిక పోషిస్తున్నారు.

**సమస్యల పరిష్కారంలో వేగం... సేవలో నిబద్ధత**

ప్రజల మధ్యకు వెళ్లి వినతులు స్వీకరించడం మాత్రమేకాదు, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడమే ఆయన ప్రత్యేకత. తన వద్దకు వచ్చిన ప్రతి బాధితుడిలో ఒక కుటుం బాన్ని చూసే మనసు ఆయనది. అందుకే మండ లంలో "అధికారం అంటే హోదా కాదు... అండగా నిలబడడమే" అనే మాట ఆయన కు సరిగ్గా సరిపోతుంది.

**40 ఏళ్ల సమస్యకు ముగింపు...,**

గణపతి ఎస్టీ కాలనీలో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న స్మశానవాటిక, రహదారి సమస్యలను ఎమ్మె ల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సహకారంతో యుద్ధప్రాతిపదికన పరిష్కరించడంలో మునిరాజు నాయుడు కీలక పాత్ర పోషించారు. కాలనీవాసుల కళ్లల్లో కనిపించిన ఆనందమే ఆయనకు నిజమైన కిరీటం అయింది.

**కన్నీరు తుడిచిన వేళ..,**

లక్ష్మీపురానికి చెందిన పేద మహిళ చెంస పుష్పకు సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన ప్రభుత్వ సాయాన్ని అమరావతి అధికారులతో చర్చించి కేవలం రెండు రోజుల్లోనే అందేలా చేసి తన కార్యదక్షతను చాటుకున్నారు. బాధిత కుటుంబం వ్యక్తం చేసిన కృతజ్ఞతలు ఆయన సేవాభావానికి నిదర్శనంగా నిలిచాయి.

**దళితుల పక్షాన ధైర్య స్వరం..**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తూ, సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పేదల సమస్యల పరిష్కారంలో ఆయన ప్రత్యేక దృష్టి కనిపిస్తోంది.

**ప్రజలే బలం... సేవే లక్ష్యం...,**

అభివృద్ధియే ధ్యేయం అనే సిద్ధాంతంతో ముందుకు సాగు తున్న రావిళ్ల మునిరాజు నాయుడు ప్రస్థానం





మండల రాజ కీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందు తోంది.

**అధికారం అంటే కుర్చీకాదు... బాధ్యత.హోదా కాదు...అండ.**

అదే తన కార్యాచరణతో నిరూపిస్తున్న నాయకుడిగా ఆయనను స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## రూ. 583 కోట్ల చెల్లింపుతో నమ్మకాన్ని నొక్కిచెప్పిన ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్

IDFC FIRST Bank

విజయవాడ

చండీగఢ్‌లోని తమ శాఖలలో ఒకదానిలో హర్యానా ప్రభుత్వ విభాగాలకు చెందిన కొన్ని ఖాతాలకు సంబంధించిన సంఘటనలకు సంబంధించి ఇటీవల వెల్లడించిన విషయాలను సూచిస్తూ చేపట్టిన చర్యలను గురించి ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ ప్రస్తావించింది. నకిలీ పత్రాలు, చెల్లింపు సూచనలను క్లియర్ చేయడంలో బ్రాంచ్‌లోని కొంతమంది ఉద్యోగులు మోసపూరితంగా వ్యవహరించారని, బహుశా బాహ్య పార్టీలతో కుమ్మక్కై ఉండవచ్చని ప్రాథమిక పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ అంశం ప్రస్తుతం సంబంధిత అధికారుల దర్యాప్తులో ఉంది. దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, హర్యానా ప్రభుత్వ సంబంధిత విభాగాలు క్లెయిమ్ చేసిన రూ. 583 కోట్ల విలువైన అసలు, వడ్డీని బ్యాంక్ వెంటనే 100 శాతం చెల్లించింది. ఏవైనా తదుపరి క్లెయిమ్‌లు లేదా సవరణలను బట్టి తుది మొత్తం మారవచ్చు. ఈ అంశాన్ని పరిష్కరించడంలో బ్యాంక్ సూత్రప్రాయమైన విధానం, సత్వర చర్య, వృత్తిపరమైన ప్రవర్తనకు హర్యానా ప్రభుత్వంలోని సంబంధిత విభాగాలు కృతజ్ఞతలు తెలిపి, ప్రశంసించాయి. హర్యానా ప్రభుత్వం, చట్ట అమలు సంస్థల పూర్తి మద్దతుతో ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ మోసానికి పాల్పడినవారిపై పోరాడి వారిని న్యాయ స్థానాల ముందు నిలబెట్టడానికి ధృడంగా నిశ్చయించుకుంది.

## అధైర్య పడొద్దు.. వచ్చేది మన ప్రభుత్వమే



నందిపల్లి నందీశ్వరాలయం వద్ద ప్రజలకు వైఎస్ జగన్ అభివాదం

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని.. అకారణంగా దాడులు చేస్తోందని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్ జగన్ వద్ద వాపోయారు. అందుకు ఆయన స్పందిస్తూ ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం తీరు దారుణంగా ఉందని, హింసాత్మక రాజకీయాలకు పాల్పడటం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు సూచించారు.

**సమస్యలు వింటూ.. ధైర్యం చెబుతూ..**

వివిధ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు వైఎస్ జగన్ వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి కష్టాలు విన్న ఆయన స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సూచించారు. ప్రభుత్వం నుంచి తమకు ఒక్క మేలు కూడా జరగలేదని వచ్చిన వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన వైఎస్ జగన్.. వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధ పడుతున్న దివంగత వైఎస్ రాజారెడ్డి సోదరి కమలమ్మను ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ ఈశ్వరయ్యను కూడా ఆయన నివాసంలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

**నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు**

వేంపల్లె మండలం నందిపల్లిలోని శ్రీ నందీశ్వర ఆలయంలో నిర్వహించిన నూతన విగ్రహ ప్రతిష్ఠ (శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామి), కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో వైఎస్ జగన్ పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి హోమాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో స్వామి వారికి అర్చన, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి పెంపొందుతుందని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుందని తెలిపారు. నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని, శ్రీ నందీశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

# పునాదీ నాదే.. పూర్తి చేసేదీ నేనే

-మొదటిపేజీ తరువాయి

వెలిగొండ, వచ్చే సంవత్సరం పోలవరం పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. వెలిగొండకు రూ.9 వేల కోట్లు కావాలి. ఇప్పటి వరకు రూ.5,455 కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ఐదేళ్ల పాలనలో రూ.500 కోట్ల పనులే చేసింది. 2021 అక్టోబరు 7న ఒంగోలులో జరిగిన సభలో జగన్ మాట్లాడుతూ 2022 ఆగస్టు నెలాఖరుకల్లా వెలిగొండ పూర్తిచేస్తామని ప్రకటించారు. తర్వాత చీమకుర్తి, మార్కాపురం బహిరంగ సభల్లోనూ ఇదిగో ప్రాజెక్టు పూర్తి చేసేస్తున్నామంటూ ప్రజలను మభ్యపెట్టారు. చివరకు ప్రాజెక్టు కట్టకుండానే జాతికి అంకితం అంటూ మోసం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తిచేసేందుకు మరో రూ.2 వేల కోట్లు కావాలి. మేం వచ్చాక 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు పెట్టాం. మార్కాపురం జిల్లాలో ఫ్లోరైడ్ 2.5– 5 పీపీఎం, కొన్నిచోట్ల 4–7 వరకు ఉంది. ఫ్లోరైడ్ ప్రభావిత ఈ ప్రాంత ప్రజలకు తాగునీరందించేందుకు వచ్చే జులై నాటికి నీళ్లు పారిస్తాం. జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు వద్దకు ఏడుసార్లు వచ్చి పరిశీలించారు. ప్రతి సోమవారం ఎంత మేర పని జరిగిందని నివేదిక తీసుకుని, పనితీరు పర్యవేక్షిస్తున్నాం. గోదావరి జలాలను నల్లమలసాగర్‌కు తీసుకొచ్చే పనులు చేపడతాం. రాయలసీమతో పాటు ప్రకాశం, మార్కాపురం జిల్లాలను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఇక్కడి నుంచి ఉద్యాన ఉత్పత్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేందుకు చేయూతనిస్తాం.

**అసెంబ్లీకి రాకుండా గోల చేస్తున్నారు**



జనం ఓట్లు వేస్తేనే మేమంతా అసెంబ్లీకి వెళ్తు న్నాం. జగన్ మాత్రం ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తానంటూ గోల చేస్తున్నారు. నా తల్లిని, భార్యను తిడుతున్నారు. ఎవరెన్ని తిట్టినా లెక్క చేయను. రాష్ట్రం కోసం, రేపటి తరం భవిష్యత్తు కోసం పని చేస్తా. తెదేపాకు అండగా ఉన్న బీసీలను అన్ని రంగాల్లోనూ పైకి తీసుకొస్తా. సామాజిక న్యాయం కోసం ఎస్సీలను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాం. ప్రజలు మరోసారి వైకుంఠపాళి ఆడొద్దు. కులం, మతం చూసి ఓటేస్తే రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుంది. ఓటుతో అండగా నిలబడితే అభివృద్ధి చేసి చూపిస్తాం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**నీరొస్తే కష్టాలు తొలగినట్లే: సీఎంతో రైతులు**

గంటవానిపల్లె సమీపంలోని ఫీడర్ కాలువ వద్ద హెలికాప్టర్ దిగిన ముఖ్యమంత్రికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల తెదేపా ఇన్‌ఛార్జులు గూడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, అధికారులు స్వాగతం పలికారు. శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు దోర్నాల మండలం పెద్దబొమ్మలాపురం గండి చెరువు నీటి సంఘం వైస్ చైర్మన్ అమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, భాజపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, రైతు సురవరం గండి వీరారెడ్డిలతో మాట్లాడారు.

swarna sagaram_Swarna sagaram.qxd 2/25/2026 10:57 PM Page 1



# "పంచాయితీ సిమెంట్ రోడ్డు ఆక్రమణ "

## దారి లేకుండా చేయడంతో ఇబ్బంది పడుతున్న రహదారి కుటుంబీకులు

## ప్రశ్నిస్తే సిమెంట్ రోడ్డు నా కోసం వేశారు అంటున్న ఆక్రమణ దారుడు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**

మండలంలోని వెంకన పాలెం గ్రామంలో అందరూ నడిచే సిమెంట్ రోడ్డును ఆక్రమించుకొని రహదారి మార్గం లో రాళ్లు ఇసుక తో అడ్డంగా పెట్టి తన 60 అంకణాల స్థలంలోకి వెళ్లేందుకుమార్గం లేకుండా ఇబ్బంది పెడుతున్నట్లు స్థానికులు ఏరువ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పలుమార్లు సామరస్య పూర్వకంగా చెప్పినప్పటికీ ఇబ్బందులు పెడుతున్నారని రహదారి మార్గం గుండా వెళ్లే ఏరువ చంద్రశేఖర్ రెడ్డి పంచాయతీ అధికారులకు స్థానిక నేతల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. దీనిపై సచివాలయ పోలీస్ కూడా రోడ్డు ఆక్రమణ పై విచారణ కూడా జరిపారు. కానీ ఆక్రమణదారుడు సిమెంటు రోడ్డు తన కోసమే వేశారని వేరే వారికి ఎలాంటి హక్కు లేదని వితండ వాదన చేస్తున్నాడని బాధితు డు వాపోతున్నారు రహదారి ఆక్రమణ తొలగిస్తానని చెప్పినప్పటికీ తప్పించుకు తిరుగుతూ

ఇంట్లో వాళ్లతో మాట్లాడిస్తున్నారని అక్రమ కేసులు



పెడతామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు పంచాయితీ అధికారులు వెంటనే స్పందించి అడ్డగించిన సిమెంట్ రోడ్డు రహదారి మార్గాన్ని అందరికీ ఉపయోగపడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు

# శ్రీసిటీ పరిశ్రమచే పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణి





**శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25, 2026:**

శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాకవర్త్ పరిశ్రమ వితరణతో ఇరుగుళం, మాదనపాళెం, అరవపాలెం జడ్పీ హైస్కూళ్ల పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్షా సామగ్రి పంపిణి చేశారు. మార్చి 16 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, పరీక్షలు వ్రాయడం కోసం ఒక్కో విద్యార్థికి ఒక రైటింగ్ ప్యాడ్, రెండు పెన్నులు, జామెంట్రీ బాక్స్ చొప్పున మొత్తం 130 మంది విద్యార్థులకు మెటీరియల్ అందచేశారు. ఆయా స్కూళ్ల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో రాకవర్త్ ప్లాంట్ హెడ్ శ్రీరామ్, కంపెనీ సిబ్బంది చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. రాకవర్త్ చొరవను అభినందించిన శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలలో చదివే ప్రతి విద్యార్థికి అన్ని రకాల విద్యావసతులు అందాలన్న లక్ష్యంతో స్థానిక పరిశ్రమల భాగస్వామ్యంతో తాము పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సహకారం నిరంతరంగా కొనసాగుతు ందన్నారు. పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం శ్రీసిటీ ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రశంసిస్తూ, శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు

## ఈదూరు ఏడుకొండలు కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందించిన నేదురుమల్లి హరీష్ చంద్ర రెడ్డి



**కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 25**

కోట మండలం నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన ఈదూరు కొండయ్య బుధవారం మరణించారు.ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి ఏడుకొండలు కుటుంబ సభ్యులకు కర్మక్రియల ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఏడుకొండలు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ మనో ధైర్యాన్ని ఇచ్చారు. అధైర్య పడవద్దని మీకు ఏ ఇబ్బంది వచ్చినా నేను అండగా ఉంటానని ఈ సందర్భంగా నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి ఏడుకొండల కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఏడుకొండలు కుటుంబ సభ్యులు హరీష్ చంద్ర రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హరీష్ చంద్రారెడ్డితో పాటు పెనగలూరు హర్షవర్ధన్ రెడ్డి,కోటయ్య,ఉదయ్, చిన్న,సునీల్,రవికిరణ్,హరి, నెల్లూరుజిల్లా విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల.రమేష్ ఉన్నారు.

## ఈదూరు కొండయ్య కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీనేత నెల్లూరు మోహన్ రెడ్డి



**కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 25**

కోట మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన ఈదురు కొండయ్య బుధవారం మరణించారు. నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా రైతు విభాగ కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి కొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఈదూరు కొండయ్య పార్థవదేహానికి పూలమాల వేసి ఆయన కుటుంబ సభ్యులను ఓదారుస్తూ అధైర్య పడవద్దని వారికి మనోధైర్యాన్ని నింపుతూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆపద సమయంలో అండగా నిలిచిన నెల్లూరు మోహన్ రెడ్డికి ఈదూరు కొండయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు మోహన్ రెడ్డి వెంట టిడిపి సీనియర్ నాయకులు శానంపూడి గోపాల్ రెడ్డి నేదురుమల్లి కిరణ్ కుమార్ రెడ్డి మురళి రెడ్డి పెనుబోలు ప్రభాకర్ రెడ్డి బూత్ కన్వీనర్ గుండాల సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

## వ్యక్తిగత దూషణలు సరికాదు:టీడీపీ తెలుగు యువత



**మనుబోలు,స్వర్ణసాగరం :**

వ్యక్తిగత దూషణలుతో విమర్శించడం మంచిది కాదని సర్వేపల్లి టీడీపీ తెలుగు యువత వైకాపా నాయకులను గట్టిగా హెచ్చరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి కాకాణిని సర్వేపల్లి టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజా గౌడ్ దూషించాడని వైకాపా నాయకులు మంగళవారం ప్రెస్ మీట్ లో వ్యక్తిగత దూషణలకు దిగారని ఇది సరికాదని హెచ్చరించారు. తను రాజకీయంగా మాట్లాడే కానీ వ్యక్తిగత దూషణలకు దిగలేదని అన్నారు. రాజా గౌడ్ ఇంటికొచ్చి దాడి చేసే దమ్ము ఎవరికైనా ఉందా అంటూ సూటిగా ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మీరేం చేశారు. మీ చిట్టా అంతా మా దగ్గర ఉందని సవాల్ విసిరారు. ప్రవగిరిపట్నం కొండలు మింగేసిన నాయకుడు రాష్ట్రంలో రెండోవాడ అంటూ ఎద్దేవా చేశారు.మీరు అవినీతికి కేరాఫ్ అయితే మా నాయకుడు నిజాయితీకి మారుపేరని అన్నారు. నోరును భాషను అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తమ ప్రభుత్వం వచ్చి 18 నెలలు మాత్రమే అయిందని రాబోయే రోజుల్లో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో సర్వేపల్లి నియోజకవర్గం తెలుగు యువత శివుడు రాజా గౌడ్, సాని వెంకటరమణయ్య, ధనుంజయ రెడ్డి,రామకృష్ణ గౌడ్,సురేష్, జితేంద్ర, భాస్కర్ గౌడ్,దశయ్య, కుమార్, పుట్ట మస్తాన్,ఉప్పల రవి, బండి కట్టు రవీంద్ర తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులకు చెట్లు పంపిణీ

**మనుబోలు, స్వర్ణసాగరం :**





గూడూరు రూరల్ పరిధిలోని పురిటిపాలెంలోని గిరిజన కాలనీలో పీపుల్స్ వెల్ఫేర్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి రెండు చెట్లు చొప్పున పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు ముఖ్యంగా గిరిజనులను విద్యావంతులను చేసి సమాజం పట్ల అవగాహన కల్పించేందుకే ట్రస్ట్ ను ప్రారంభించాం అన్నారు. వివిధ మండలాల్లోనే కాక జిల్లా వ్యాప్తంగా ట్రస్ట్ తరఫున సేవలందిస్తున్నామని గుర్తు చేశారు.తమ వాకిట్లోనే చెట్లను పెంచి ఆ పండ్లను తింటే పూర్తి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.గతంలో కూడా ఈ క్రమంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు. ప్రతి ఇంటికి జామ చెట్లను పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నుండి ప్రారంభించామని ఉమ్మడి నెల్లూరు జిల్లా తిరుపతి జిల్లాలో వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాని నేటి నుండి కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అరుణ్ బాబు గ్రామ గిరిజన పెద్దలు తదితరులు పాల్గొన్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## కాణిపాకం కి మహర్దశ అభివృద్ధి పథంలో పూతలపట్టు నియోజకవర్గం

### ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ కృషితో కాణిపాక దేవస్థానానికి మహోజ్వల కాలం



**కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**

గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ ప్రత్యేక చొరవతో కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయ అభివృద్ధికి భారీ కేటాయింపులు జరిగాయి. ప్రభుత్వ భూమి కేటాయింపు కాణిపాక దేవస్థానానికి 18 ఎకరాల 60 సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ చారిత్రాత్మక ఆమోదం తెలిపింది. నూతన ప్రాజెక్టులు ఈ భూమిలో అత్యాధునిక థీమ్ పార్క్, గెస్ట్ హౌస్ మరియు సాంప్రదాయ వేద పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. మౌలిక సదుపాయాలు: ఇప్పటికే టీటీడీ ద్వారా 25 కోట్లతో అధునాతన వసతి గృహాలు మరియు కళ్యాణ మండపాల పనులు సాగుతున్నాయి.భక్తుల సౌకర్యార్థం, ఆధ్యాత్మిక శోభతో కాణిపాకాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యం పెట్టుకున్న పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళి మోహన్, ఎం ఎల్ ఏ కి నియోజకవర్గ ప్రజల ధన్యవాదాలు తెలియజేశారు

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి ఎస్ ఐ జయశ్రీ

### వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ ఐ



**ఐరాల, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**

ఐరాల మండలం వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్న ఎస్ ఐ జయశ్రీ. జిల్లా ఎస్పీ తుషార డ్యూడీ ఆదేశాల మేరకు ఐరాల వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ వాటి వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించిన ఐరాల ఎస్ ఐ జయశ్రీ, వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని మనల్ని నమ్ముకుని తల్లిదండ్రులు భార్యాబిడ్డలు అన్నదమ్ములు ఉన్నారని తెలియజేశారు, అంతేకాకుండా వాహనాలు నడిపేటప్పుడు అతివేగంగా నడిపి ప్రాణాలపై కి ప్రమాదాలు తెచ్చుకో రాదని వాహనాలు నెమ్మదిగా నడపాలని వాహనదారులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాలకు అండగా టీడీపీ నేత ఉచ్చూరు రవీంద్రనాథ్ రెడ్డి



**కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 25**

కోట మండలం జరుగుమల్లి గిరిజన కాలనీ నిరుపేదలకు టిడిపి నేత ఉచ్చూరు రవీంద్రనాథ్ రెడ్డి అండగా నిలిచారు.ఇటీవల జరుగుమల్లి గిరిజన కాలనీకి చెందిన చెంచయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో చెంచయ్య ఉత్తర క్రియలు ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు,కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ ఉచ్చూరు రవీంద్రనాథ్ రెడ్డి చెంచయ్య కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఉచ్చూరు రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన చెంచయ్య కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.ఈనేపద్యంలో చెంచయ్య కుటుంబ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.పంచాయతీ పరిధిలో ఎవరికి ఏ సమస్యలు ఉన్నా ఇబ్బందులు వచ్చినా వాటిని పరిష్కరిస్తూ ప్రజలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## చంద్రగ్రహణం సందర్భంగా మార్చి మూడున కాణిపాకం ఆలయం మూసివేత

**కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25:**



చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3 ఉన్న కాణిపాకం ఆలయ మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ తెలిపారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధాలయాలను ఆరోజు ఉదయం 6.20 గంటల కు మూసివేసి సాయంత్రం 6:47 గంటలకి తెలుస్తామన్నారు, ఆలయ సంప్రోక్షణ, ఆలయ శుద్ధి పుణ్యాహవచనం ఏకాంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు, చంద్రగ్రహణం సందర్భంగా అజిత సేవలను రద్దు చేస్తున్నట్టు యువ తెలిపారు, నాలుగో తేదీ ఉదయం యధావిధిగా ఆలయాన్ని తెరిచి భక్తులకు దర్శనానికి అనుమతిస్తామని తెలియజేశారు

swarna sagaram_Swarna sagaram.qxd 2/25/2026 10:57 PM Page 2



## మత్స్య కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం



**ముత్తుకూరు... స్వర్ణ సాగరం**

మండలంలోని మత్స్య కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (చీూా) ప్రత్యేక శిబిరం ఫిబ్రవరి 25 నుంచి మార్చి 3 వరకు నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో భాగంగా మొదటి రోజు బ్రహ్మదేవి గ్రామంలో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు 38 మంది, పీజీ విద్యార్థులు 12 మంది పాల్గొన్నారు. డాక్టర్ కే. ధనపాల్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనపాల్ మాట్లాడుతూ రానున్న ఏడు రోజుల పాటు గ్రామంలో రైతుల సమస్యలను తెలుసుకొని వారికి అవసరమైన సేవలు అందించాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రొఫెసర్ టీ. నీరజ మాట్లాడుతూ, ఈ ఎన్ఎస్ఎస్ కార్యక్రమం రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా నిర్వహించాలని సూచించారు. డాక్టర్ కే. త్రివేణి ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆఫీసర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది సహకారంతో గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 100 మంది గ్రామస్తులు లబ్ధి పొందారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ దీప్తి, డాక్టర్ పి. సందీప్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా హాజరైన స్టేట్ బ్యాంక్ మేనేజర్ చిరంజీవి



**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

తిరుపతి జిల్లా కె వి బి పురం మండలం కాళంగి గ్రామంలో విడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు అనంతరం కేవైసీ,సికేవైసీ,రీకేవైసీ, సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ మేనేజర్ చిరంజీవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కేవైసీ రీకేవైసీ చేయించుకోవడం వల్ల ఎలాంటి నిరంతరాయం లేకుండా అకౌంట్ ను కొనసాగించుకోవచ్చు,అదేవిధంగా ఇన్సూరెన్స్ 1.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,2.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన గురించి వివరించారు,సైబర్ క్రైమ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి,ఆధార్ అకౌంట్ నెంబర్ మొదలైన వాటి గురించి అడిగినట్లయితే ఇవ్వకూడదని తెలిపారు బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ వేసుకోవాలన్నారు ఇన్సూరెన్స్ వేసుకున్న వ్యక్తి మరణిస్తే వారి కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ క్రాంతి కుమార్,కార్తీక్ జానకిరామయ్య తరితరులు పాల్గొన్నారు

## శ్రీ మొగిలీశ్వర స్వామి దేవస్థానం హుండీల ద్వారా రు.8,81,285.00/-లు ఆదాయం.



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 25**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వరస్వామి దేవస్థానమునకు సంబంధించిన హుండీల లెక్కింపు బుధవారం చిత్తూరు దేవదాయశాఖ తనిఖీదారు యస్.శ్వేత పర్యవేక్షణలో, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త యమ్.బి.విజయకుమార్, కార్యనిర్వహణాధికారి ఎ.మునిరాజ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.86 రోజులకు గాను దేవస్థానం హుండీలు ద్వారా రూ 7,96,688.00లు అన్నదానము హుండీలు ద్వారా రూ 84,597.00 రావడం జరిగినది. భక్తులు హుండీలో సమర్పించిన బంగారం 18 గ్రాము 20 మిల్లిగ్రాము, వెండి 92 గ్రాముల 400 మిల్లిగ్రాము వచ్చినట్లు ఆలయ ఈఓ మునిరాజులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో మునిరాజులు,ఇన్చార్జి శరవణ,ఆలయ ధర్మకర్త ఎం బి విజయకుమార్,గ్రామస్తులు మంజునాథ్ నాయుడు,ప్రసాద్ నాయుడు ,సోమశేఖర్ నాయుడు,బంగారుపాళ్యం హెడ్ కానిస్టేబుల్ వినాయకం, ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, బాలాజీ, పాల్గొనడం జరిగినది.

## "గురుకులాల బ్యాక్లాగ్ పోస్టులు వేకెన్సీఖాళీల భర్తీ ప్రవేశ పరీక్ష మార్చి 8 కి వాయిదా"

### "5 వ తరగతి జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష మార్చి1"

### తల్లిదండ్రులు గమనించాలి

### కోడూరు బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ వెల్లడి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల లో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టుల కు సంబంధించి 6,7,8,9 మరియు 10వ తరగతి కి సంబంధించిన ప్రవేశ పరీక్ష మార్చి నెల 8వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు కోడూరు బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ ఓ ప్రకటన లో తెలిపారు మార్చి2 న నిర్వహించాల్సిన ఈ ప్రవేశ పరీక్ష 8 కి మార్చబడినట్లు తెలిపారు.5 వ తరగతి జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష మార్చి 1 ఆదివారం యధాప్రకారంగా జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారువిద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు

# ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు





**కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 25**

కోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8వ 9వ తరగతి విద్యార్థులలో సామాజిక చైతన్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటి వెంకట కృష్ణయ్య తెలిపారు. బుధవారం మండలంలోని కోట బాలికలు,కోట బాలురు,చిట్టేడు, ఊనుగుంటపాలెం,గూడలి, కొక్కుపాడు,కొత్తపాలెం,ఉత్తమ నెల్లూరు, పెద్ద గోవిందపల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకమును ఆర్.వి. ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటీ వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ సమాజంలో సమానత్వం,విద్య ప్రాముఖ్యత వంటి విలువలను విద్యార్థులు చిన్నప్పటి నుంచి తెలుసుకోవాలని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు యువతకు మార్గదర్శకమని ఆయన స్ఫూర్తితో విద్యలో ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులు అంబేద్కర్ బాల్యం,విద్యాభ్యాసం,సామాజిక సంస్కరణలు,రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర,వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యాస రూపంలో వ్యక్తీకరించాలన్నారు.విద్యార్థుల్లో పఠన అలవాటు,చరిత్రపై ఆసక్తి, సమాజం పట్ల బాధ్యత భావం పెంపొందించడం,ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. పోటీలలో ప్రతి పాఠశాలకు మొదటి బహుమతి 3 వేలు రూపాయలు, ద్వితీయ బహుమతి 1000 రూపాయలు,అలాగే ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాలోని ముఖ్య అధికారి చేతులు మీదుగా బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనంతా అవినీతిమయం





### -- కాకాణి గోవర్ధన్ రెడ్డి

**ముత్తుకూరు.. స్వర్ణసాగరం**

మండలంలోని పంటపాలెం గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కూటమి ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి తావులేకుండా కేసులు, కక్షసాధింపులే ప్రధానంగా కొనసాగుతున్నాయని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా పంటపాలెం గ్రామస్తులు తమ ఆవేదనను కాకాణి ఎదుట వెల్లబుచ్చారు. రైతులకు కనీస మద్దతు ధర లభించకపోతే ఆత్మహత్యలే శరణ్యమవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి పాలనలో యూరియా సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం వెంటనే కనీస మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని వారు కోరారు. పంటపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోలూరు కాంతమ్మ కుటుంబాన్ని కాకాణి పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ, కూటమి పాలనలో ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ కక్షసాధింపులకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. సర్వేపల్లి నియోజ కవర్గంలో ఇరిగేషన్ పేరిట పనులు చేయకుండానే దొంగ బిల్లులు వేసి రైతులకు తీవ్ర ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లలో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ కాలువలు శుభ్రం చేయకపోవడంతో పంటలకు నీరు అందక ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.రైతుల పంటలు ఎండిపోతున్న పరిస్థితుల్లో బాధ్యత వహించాల్సిన సోమిరెడ్డి సిగ్గుతో తలవంచుకోవాల్సి ఉండగా, లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో అదనంగా రైతులను అడ్డుపెట్టుకొని దోపిడీకి పథకాలు రచిస్తున్నారని కాకాణి ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుని, చివరి ఆయకట్టు వరకు సాఫీగా నీరు అందించామని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పార్టీలకు అతీతంగా రైతులందరికీ సమృద్ధిగా, సమర్థవంతంగా యూరియా అందించామని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల ముంగిటకే యూరియా సరఫరా చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. అయితే కూటమి పాలనలో యూరియా అందక రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, తెలుగుదేశం నాయకుల వద్ద బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు యూరియా కొనాల్సిన దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. యూరియా కార్డుల పేరిట ఎకరాకు మూడు బస్తాలు ఇస్తామని కార్డులు పంపిణీ చేయడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. ధాన్యం కోతలు ప్రారంభమైన ఈ తరుణంలో వరి సాగు ప్రధానంగా చేపట్టిన నెల్లూరు రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించాల్సిందేనని కాకాణి డిమాండ్ చేశారు. జిల్లా యంత్రాంగం మొక్కుబడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి సేకరణ చేపట్టకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ధరల స్థిరీకరణ నిధికి కేవలం రూ.500 కోట్లు కేటాయించడం రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులను అన్ని విధాల ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ధాన్యం కొనుగోలు చేసి కనీస మద్దతు ధర చెల్లిస్తామని ఆర్భాటపు ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో శూన్యమని విమర్శించారు. మార్కెట్లో రైతుల పండించిన వరి పంటకు కనీస మద్దతు ధర లభించకపోతే, ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలబడి అన్ని విధాల అండగా ఉంటామని, కనీస మద్దతు ధర కల్పించకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల తరఫున పోరాటం చేస్తుందని కాకాణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి నెల్లూరు శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, బాలస్వామి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## "మహిళా మోర్చా" పదవికి గుర్తింపు తెస్తా

### బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ కవిత

### మీడియా సమావేశంలో వెల్లడి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**



జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శిగా తనను నియమించడం పట్ల ఆ పార్టీ శ్రేణులకు ముంగల దొరువు గ్రామ సర్పంచ్ చిట్టేటి కవిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బుధవారం మండలంలోని తన స్వగ్రామంలో మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి గుర్తింపు తెస్తానని తెలిపారు.ఈ పదవి లభించడంలో సహకరించిన జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలకల ప్రవీణ్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు శీపా రెడ్డివంశీధర్ రెడ్డి ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కరణం సుభాషిణికి తోటపల్లి గూడూరు బిజెపి మండల నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్థానిక గ్రామస్తులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారుతాను గ్రామ సర్పంచిగా తన వంతు కృషి చేశానని తెలిపారు.స్థానిక ప్రజలు తనపై నమ్మకం ఉంచి మరోసారి అవకాశం ఇస్తేగ్రామపంచాయతీకి గుర్తింపు తెస్తానని తెలిపారు.ఇటీవల ఈ గ్రామంలోవేమిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్న సభలోనెల్లూరు జిల్లా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిసర్పంచ్ గా కవితకు మరో అవకాశంఇవ్వాలని సూచించడం జరిగిందిప్రభాకర్ రెడ్డి మాట ఎంతవరకునెరవేరుతుందో రాబోవు పంచాయితీ ఎన్నికలలో తేలనుంది.

## పదో వార్డులో ఆగని కూరగాయల పంపిణీ

### ప్రతిఫలం ఆశించకుండా చేసే సహాయం దైవత్వంతో సమానం

### కాంగ్రెస్ నాయకులు మల్లం అనిల్



**స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 25**

సమాజం పట్ల బాధ్యత,సేవ బావమే,అసలైన మానవత్వం అని కాంగ్రెస్ నాయకులు మల్లం అనిల్ అన్నారు.బుధువారం 10వ వార్డ్ లో ఉన్న పేదలకు కూరగాయల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న తమ అవార్డు ప్రజలకు అనునిత్యం అండగా అండగా ఉంటానన్నారు. ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్య సాయం వంటి సంక్షేమ పథకాలను సకాలంలో అందించే విధంగా కృషి చేస్తానన్నారు. సహాయ గుణంతో సేవా భావంతో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు.

swarna sagaram_Swarna sagaram.qxd 2/25/2026 10:57 PM Page 3



# రాము తండా గ్రామం లో కొత్త మోటార్లను ఏర్పాటు

## సర్పంచ్ గుగులోత్ వినోద్ నాయక్



సమస్య ఏదైనా పరిష్కారం దిశగా సర్పంచ్ గుగులోత్ వినోద్ నాయక్, కృషి చేస్తున్నారు. డోర్నకల్ మండలంలోని రాము తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్,ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. తండాలో ఉన్న ప్రతి సమస్యను తన సమస్యగా తీసుకొని ముందుకు కోనసాగుతున్నారు. దాదాపు లక్ష రూపాయలతో మూడు బావులకు కొత్త మోటార్లను పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామ సిబ్బంది , గోపాల్, కృష్ణ, బిక్యాతో కలిసి స్వయంగా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే గ్రామ వీధులలో చీకటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యను అర్థం చేసుకొని వెంటనే 200 వీధి కొత్త లైట్లు ఏర్పాటు చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ నాయక్, మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారం చేయడానికి కట్టుబడి ఉన్నానని చెప్పారు . గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధితో ముందుకు తీసుకువెళ్లడానికి పంచాయతీ బృందం సమిష్టిగా కృషి చేస్తుందని తెలిపారు.. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకోనివ్వకుండా శుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టామని వివరించారు. అలాగే ప్రతి ఇంటికి తాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మోటార్ల రిపేర్ లు, నీటి ట్యాంకుల శుభ్రం చేసే వంటి పనులు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. గ్రామ ప్రజలతో నిత్యం సంప్రదిస్తూ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, తక్షణమే పరిష్కరించడం తన ధ్యేయం అని తెలిపారు . ప్రజల అభిప్రాయాలు, సూచనలు పంచాయతీ అభివృద్ధికి దోహదం చస్తున్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధి పట్ల సర్పంచ్ చూపిస్తున్న కృషిని తండా ప్రజలు అభినందించారు. పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని పేర్కొన్నారు .

# పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష కిట్ల పంపిణీ.

**ఏర్పేడు స్వర్ణసాగరం ఫిబ్రవరి 25**



ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రత్నాకరం మిత్ర బృందం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పదో తరగతి చదువుతున్న 77 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్‌తో కూడిన కిట్లను అందజేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏర్పేడు మండలం తెలుగు యువత అధ్యక్షులు పూల హేమాక్షి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యే భవిష్యత్తుకు పునాది అని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన కోగంటి లక్ష్మీ చైతన్య, దేదీప్య, యర్రు నవీన్‌లను నిర్వాహకులు ఘనంగా అభినందించారు.కార్యక్రమంలో వికృతమాల సంతాన సంపద వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు రత్నాకరం రాము స్వామి, కృష్ణ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు..

# డిమాండ్ల సాధనలో కీలక పాత్ర... ఉద్యోగుల నాయకుడికి ఘన సత్కారం,



**స్వర్ణసాగరం -తొట్టంబేడు,**

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడి విజయాలు సాధించిన తిరుపతి జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పప్పు చిరంజీవి రెడ్డికి తంగళ్ళపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు.జిల్లా సహకార సంఘ ఉద్యోగుల సుదీర్ఘ డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర యూనియన్ మార్గదర్శకత్వంలో ఆయన చేసిన కృషి ఫలితంగా పలు సమస్యలు పరిష్కారమయ్యాయని సహచరులు తెలిపారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ఆయన చూపిన పట్టుదల అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, శేఖర్ బాబు, వాసు, భాస్కర్, దివ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసిన సోమశేఖర్ నాయుడు

**ఐరాల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25:**



ఐరాల మండలం,ఫిబ్రవరి 25,1978లో కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నుండి 28 ఏళ్ల చిన్న వయస్సులో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో యువజన కోటాలో గెలిచి, అంజయ్య ప్రభుత్వంలో రాష్ట్ర చరిత్రలోనే అతి పిన్న వయస్కుడైన మంత్రిగా (సిని మాటోగ్రఫీ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్) బాధ్యతలు స్వీకరించారు.

**తొలిరోజుల రాజకీయ ప్రస్థానం ఎన్నిక 1978లో కాంగ్రెస్ (x) అభ్యర్థిగా గెలుపు.**

పదవి చిన్న వయస్సులోనే మంత్రి పదవిని చేపట్టారు, ఇది ఆయన ఆర్గనైజింగ్ నైపుణ్యాన్ని చూపింది.ఆ తర్వాత 1983లో టీడీపీలో చేరి, తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు.అతను 1978–1983 వరకు శాసనసభ్యుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు.నేటికీ సరిగ్గా 48 సవంత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి మనందరి అధినేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి అభినందనలు తెలిపిన పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు.

# గణనాధుని సేవలో జాతీయ మానవ హక్కుల కమిషనర్ ఎన్ హెచ్ ఆర్ సి గర్గ్ వారి బృందం




**కాణిపాకం , స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**

కాణిపాక వినాయక స్వామి వారి దర్శించుకున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్ హెచ్ ఆర్ సి గార్గ్ మరియు వారి బృందం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్ హెచ్ ఆర్ సి గార్గ్ , మరియు వారి బృందం స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్యక్రమంలో చిత్తూరు ఏఎస్పి రాజశేఖర్ రాజు, సీ.ఐ లు నెట్టికంటయ్య, మహేశ్వర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంబులూరు వేమలమ్మ పరమేశ్వరి ఆలయంలో కరెంట్ షాక్ సర్క్యూట్

**స్వర్ణ సగరం దక్కిలి ( ఫిబ్రవరి 24)**



తిరుపతి జిల్లా దక్కిలి మండలం వెంబులూరు గ్రామం నందు వేములమ్మ పరమేశ్వరి ఆలయం ఉంది అయితే 500 సంవత్సరాలు చరిత్ర గల ఈ దేవాలయం ఆ రోజుల్లో వెంకటగిరి యువరాజు గారు స్వయంగా ఈ దేవాలయానికి సింహ వాహనాలు అలంకరణలు అమ్మవారి వస్తువులు ఇచ్చినారని గ్రామ పెద్దలు చెప్పున్నారు అయితే రాత్రి కరెంట్ షాక్ సర్క్యూట్ అయ్యా అమ్మవారి సింహ వాహనం అలంకరణ వస్తువులు అన్ని కాలి బూడిదైనాయి ఇందుకు గ్రామస్తులందరూ కూడుకొని ప్రభుత్వం వారిని దేవాదాయ శాఖ మంత్రి మరియు వెంకటగిరి శాసనసభ్యులను మా గుడి కి ఈ వాహనాలను అలంకారాలను ఇప్పించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో తోట వెంకటేశ్వర్లు పాయసం పెంచలయ్య కందల గురునాధం గాలి ధశరద పాయసం కోటి పాయసం శేషయ్య ఆవుల రవి కందుకూరి జగదీశ్వరరావు పాయసం కోటయ్య పెద్ద అంకయ్య కోడిదల పాపయ్య గాలి సుబ్బారావు పూల వెంకటేశ్వర్లు కందల లక్షమ్మ గురంకోండ ధశరద సూరేపల్లి జనార్ధన్ మరియు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైభవంగా శ్రీరాముల వారి కుంభాభిషేకం,

## వేదఘోషల మధ్య భక్తి పారవశ్యం ప్రముఖుల సమక్షంలో మహోత్సవం,

**స్వర్ణసాగరం -తొట్టంబేడు,**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ పరిధిలోని తాటిపర్తి హరిజనవాడలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ రాముల వారి ఆలయ కుంభాభిషేక మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో, వేదమంత్రాల నాదాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఆలయ ప్రాంగణం పుష్పాలతో అలంకరించి, మంగళవాయిద్యాల నినాదాలతో కార్యక్రమాన్ని ఘనంగా ఆరంభించారు .గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, ఆయన సతీమణి మండల ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ దంపతులు ఈ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కుంభాభిషేక కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అనంతరం వాసుదేవ నాయుడు దంపతులు స్వామివారిని దర్శించుకుని గ్రామ ప్రజలందరూ అష్టాయురోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ మహోత్సవానికి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, ఎంజిఎం గ్రూప్ అధినేత గుడ్లూరు మల్లికార్జున నాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్ర, టిడిపి మండల సీనియర్ నాయకులు శోభన్ నాయుడు, గ్రామస్తులు వెంకటేష్, శివ, సురేష్ దాము, చందు, పృధ్వి, బాలాజీ, శ్రావణ్, సునీల్, దాము, కార్తీక్, బాలాజీ నాయుడు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు హారతులతో స్వామివారిని ఆరాధించగా, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.నూతన శ్రీరామాలయం నిర్మాణంతో తాటిపర్తి హరిజనవాడకు ఆధ్యాత్మిక వైభవం చేకూరిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ ఆలయం గ్రామ ప్రజలకు భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. కుంభాభిషేక మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.శ్రీరామ నామస్మరణల మధ్య ముగిసిన ఈ మహోత్సవం గ్రామ చరిత్రలో ఒక స్మరణీయ ఘట్టంగా నిలిచింది.

# “గోవింద మాలస్వాములు “తిరుమల యాత్ర “







**నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**

సింహపురి వైద్య సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేది న గొలగముడి వెంకయ్య స్వామి ఆశ్రమం లో శ్రీవేంకటేశ్వర స్వామి యానాదులు సమారాధన కార్యక్రమం కోసం సుమారు 400మంది గిరిజనలు గోవింద మాల ధరించడం జరిగింది. వీరు గ్రామ గ్రామాన వెంకటేశ్వర స్వామి ముడుపులు అందచేశారు. ఈ రోజు 400మంది స్వాములు వారి కుటుంబ సభ్యులు మొత్తం 700మంది స్వామి వారి ముడుపులు తీసుకొని తిరుమల యాత్ర కు రంగనాథస్వామి గుడి దగ్గర నుంచి బలుదేరారు. ఈ కార్యక్రమం లో సింహపురివైద్య సేవా సమితి ఉపాధ్యక్షులు బాలు సుబ్బారావు,జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్, ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి రమేష్, కృష్ణా రెడ్డి, మోపురు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తల్లులకి బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం

**ఐరాల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25:**



ఐరాల మండలం పెద్ద గొల్లపల్లి గ్రామం అంగనవాడి కేంద్రంలో తల్లులకి బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం కల్పించిన ఐ సి డి సి ఎస్ సూపర్వైజర్ ఏ రమాదేవి, ఈ సమావేశం నందు ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లల ఆరోగ్యానికి హానికరమని తెలియజేశారు, శారీరిక ఆరోగ్యంపై అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు, బాల్య వివాహం సామాజిక నేరమని అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండాలి, అబ్బాయిలకి 21 నిండాలి నిండాలి, నిండకముందు వ్యూహం జరిపిస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు, పిల్లల హక్కులు చట్టం , ఫోక్స్ చట్టం పై తల్లులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ కే. శశికళ, అంగన్వాడీ వర్కర్ హెల్పర్ యమున, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో పెళ్లి కోసం రెండున్నరేళ్ల కన్నకూతురినే హత్య చేసిన తల్లి..

## నిందితుడి సహాయంతో చిన్నారి మృతదేహం వెలికితీత...



**ఏర్పేడు స్వర్ణసాగరం ఫిబ్రవరి25**

ప్రియుడితో పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశంతో కన్నకూతురినే హత్య చేసిన హృదయ విదారక ఘటన తిరుపతి జిల్లాలో చోటుచేసుకుంది. ఈ ఘటన తిరుపతి పోస్టల్ కాలనీలో వెలుగులోకి వచ్చింది.ఆశాలత అనే మహిళ తన రెండున్నరేళ్ల కూతురు దుర్గను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. చిన్నారి కనిపించడం లేదంటూ ఆశాలత తల్లి నాగరత్నమ్మ ఫిర్యాదు చేయడంతో తిరుపతి ఈస్ట్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో ఆశాలత మరియు ఆమె ప్రియుడు రెడ్డి కుమార్ ఇచ్చిన సమాధానాలు పొంతన లేకపోవడంతో పోలీసులు అనుమానంతో విచారణను ముమ్మరం చేశారు. చివరకు విచారణలోనే చిన్నారిని హత్య చేసి మృతదేహాన్ని పాతిపెట్టినట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడు రెడ్డి కుమార్ ఏర్పేడుమండలంలోని చెన్నంపల్లికి చెందిన వ్యక్తి కావడంతో, చిన్నారి మృతదేహాన్ని పాపానాయుడుపేట సమీపంలోని స్వర్ణముఖి నది వద్ద పాతిపెట్టినట్లు వెల్లడైంది.ఈ సమాచారంతో బుధవారం తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు తన బృందంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏర్పేడు ఎమ్మార్వో ఏం. భార్గవి, ఏర్పేడు సీఐ బి. శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో నిందితుడి సహాయంతో చిన్నారి మృతదేహాన్ని వెలికితీశారు.తదుపరి వైద్యాధికారుల సహాయంతో పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# వరుస మోటర్ సాటర్ల చోరీలు రైతులకు రక్షణ కరువు.

## పంట చేతికొచ్చే వేళ సాగునీటి సంక్షోభం



**ఏర్పేడు స్వర్ణసాగరం ఫిబ్రవరి 25**

చింతలపాలెం గ్రామంలో వ్యవసాయ పొలాల్లో ఏర్పాటు చేసిన మోటర్ పంప్‌లకు సంబంధించిన సాటర్లు (స్టార్టర్/కంట్రోల్ బాక్స్ భాగాలు) వరుసగా చోరీకి గురవుతున్నాయి. రాత్రి వేళ గుర్తుతెలియని వ్యక్తులు మోటర్ బాక్స్‌లను పగలగొట్టి, లోపల ఉన్న సాటర్లు మరియు వైర్లు ఎత్తుకెళ్లినట్లు రైతులు చెబుతున్నారు.ఈ చోరీల కారణంగా మోటర్ బాక్స్‌లు పూర్తిగా పాడైపోయి సాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో పంటలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట చేతికొచ్చే కీలక సమయంలోనే ఈ తరహా ఘటనలు జరుగుతుండటంతో సాగు పనులు అస్తవ్యస్తమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే అనేకసార్లు ఇలాంటి చోరీలు జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం నుంచి సరైన స్పందన లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పొలాల వద్ద భద్రతపై నమ్మకం కోల్పోతున్నామని, వెంటనే గస్తీ పెంచి దోషులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.ఈ ఘటనలపై చింతలపాలెం గ్రామ రైతులు ఏర్పేడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# వెంబలూరు పొట్ట దేవమ్మకు P.M.E.G.P. గొర్రెలు లోను




స్వర్ణ సగరం దక్కిలి ( ఫిబ్రవరి 25)

తిరుపతి జిల్లా దక్కిలి మండలం బిజెపి జనరల్ సెక్రెటరీ. గుండాల దేవర సహకారంతో గొర్రెలు లోన్ మూడు లక్షల 50 వేలు. వెంబలూరు పొట్ట దేవమ్మ కు .డక్కిలి బ్యాంకు సహాయంతో ఇవ్వడం జరిగినది ఇదేవిధంగా. డక్కిలి మండలంలోని నిరుపేదలకు .ఎస్సీ .ఎస్టీ .బీసీ. మైనార్టీ వారికి దక్కిలి బ్యాంకు ద్వారా అందజేయడం జరిగినది. ఒక జీవనోపాధ్యాయం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెట్టిన ఈ పథకాన్ని .మనం వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ గౌరవనీయులు. ఎస్.ఎస్.ఆర్ .నాయుడు గారు. సలహా మేరకు .డక్కిలి మండల కమిటీ. బిజెపి కార్యాలయం నందు. అప్లై చేయడం జరిగినది. వారి యొక్క జీవన. ఉపాదానికి .కేంద్ర ప్రభుత్వము అందజేసిన. ప్రధానమంత్రి .ఎంప్లాయిమెంట్. జనరేషన్ .ప్రోగ్రాం .కింద చేయడం జరిగినది. డక్కిలి మండలంలోని. కేంద్ర ప్రభుత్వం ద్వారా. విశ్వకర్మ యోజన పథకం ద్వారా. కుట్టు మిషన్లు. ఎవరి రికమండేషన్ లేకుండా. లక్ష రూపాయలు లోను ఇవ్వడం జరిగినది. మన డక్కిలి ా్యా.+.దీ. సాయంతో . విశ్వకర్మ యోజన పథకం .మన నరేంద్ర మోడీ ఎర్రకోటలో స్థాపించిన విషయం అందరికీ తెలుసు. కేంద్ర ప్రభుత్వంతో ఈ పథకాలన్నీ. ఉపయోగించుకోవాలని మిగతా ప్రజలకు తెలియజేయడమైనది .ఎన్. డి. ఏ .కూటమి ప్రభుత్వ ఏకవంతంగా పనిచేస్తుందని ఎస్.ఎస్.ఆర్. నాయుడు తెలియజేయడమైనది.

## శ్రీ గోపాలకృష్ణయ్య పాఠశాలలో 26 న ఫ్రూట్ డే

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25

బుచ్చిరెడ్డిపాలెం శ్రీ గోపాలకృష్ణయ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 26 గురువారం విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఉదయం 10 గంటలకు ఫ్రూట్ డే కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా శ్రీ హర్ష డెంటల్ హాస్పిటల్ వైద్యురాలు డి పిశ్రీ హర్ష హాజరవుతున్నట్లు తెలిపారు

## శ్రీకాళహస్తిలో ప్రజాసేవయే ప్రధాన లక్ష్యం

-- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితునికి రూ.88,409 ఆర్థిక సహాయం



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు.శాసనసభ్యులు సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి, అనారోగ్యంతో బాధపడుతున్న 7వ వార్డు నివాసి జి. చంద్రయ్యకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.88,409 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలబడటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి. విజయకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంట రమేష్, పేట బాలాజీ, 7వ వార్డు ఇంచార్జ్ కొలత్తూరు కుమార్, జి. ప్రకాష్, ఆర్కాడు ఉపేంద్ర, జి. కిరణ్, ఎస్. నరసింహులు, జె. గణేష్ పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ఆదర్శప్రాయుడు కామ్రేడ్ తాళ్ల వెంకయ్య...

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

కోవూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:




సిపిఎం పార్టీ పట్ల అంకిత భావంతో, పేదరికంలోనూ కడవరకు పార్టీ సిద్ధాంతాలకే కట్టుబడి జీవించిన కామ్రేడ్ తాళ్ల వెంకయ్య అందరికీ ఆదర్శప్రా యుడని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కొని యాడారు. బుధవారం బుచ్చిరెడ్డిపాలెంలోని పార్టీ మండల కార్యాలయంలో మండల కమిటీ కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో తాళ్ల వెంకయ్య సంస్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ

**సామాన్య జీవితం – అసామాన్య పోరాటం:** పెనుబల్లి గ్రామంలో జన్మించి, కల్లుగీత వృత్తిని కొనసాగిస్తూనే వెంకయ్య పార్టీ వైపు ఆకర్షితులయ్యారు. సాధారణ సానుభూతిపరునిగా ప్రయాణం మొదలుపెట్టి, పెనుబల్లి శాఖా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టే స్థాయికి ఎదిగారు..

**సిద్ధాంతంపై నిబద్ధత..** జీవితాంతం పేదరికంలోనే ఉన్నప్పటికీ, ఎన్నడూ ప్రలోభాలకు లోంగకుండా చివరి శ్వాస వరకు పార్టీ కోసమే పనిచేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ గుర్తుచేశారు..

**.నిరంతర పోరాట యోధుడు..**ప్రజల కోసం సాగించిన ఉద్యమాల్లో వెంకయ్యపై సుమారు 20 కేసులు నమోదైనప్పటికీ, ఎక్కడా వెనుకంజ వేయకుండా పోరాడారని, ఇది నేటి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జక్కా వెంకయ్య సలహాల మేంకు ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని వివరించారు...

**పాల్గొన్న ముఖ్య నాయకులు..**ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమ రాజు మాట్లాడుతూ వెంకయ్య సేవలను స్మరించుకున్నారు. సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున రావు, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు పుత్తేటి మల్లికార్జున, గరికపాటి సురేష్‌తో పాటు తాళ్ల వెంకయ్య కుటుంబ సభ్యులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆక్వా చెరువుల్లో కోళ్ల వ్యర్థాల వినియోగంపై నిషేధం

APSADA--CAA చట్టాల ప్రకారం కఠిన చర్యలు

మత్స్యశాఖ జేడీ శాంతి హెచ్చరిక



ముత్తుకూరు.. స్వర్ణసాగరం

మండల పరిధిలోని ఆక్వా చెరువులు, రైస్ ఫీల్డుల్లో కోళ్ల వ్యర్థాలు వినియోగించడం పూర్తిగా నిషేధమని మత్స్యశాఖ జేడీ శాంతి స్పష్టం చేశారు. కోళ్ల వ్యర్థాల వాడకం వల్ల నీటి కాలుష్యం పెరిగి, చేపలు,రొయ్యల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆక్వా చెరువుల్లో పౌల్ట్రీ వేస్ట్ వినియోగాన్ని ా్యూూణూ చట్టం--2020 ప్రకారం నిషేధించినట్లు పేర్కొన్నారు. చట్టంలోని సెక్షన్ 8, 21ల ప్రకారం నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ చట్టం--2005లోని సెక్షన్ 13, 14, 15ల ప్రకారం కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆక్వా సాగుకు సంబంధించి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా చీూబొ పోర్టల్ ద్వారా పొందాలని, అనుమతులు లేకుండా సాగు చేపట్టినట్లయితే జరిమానాలు, చెరువుల మూసివేత వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టాలను అతిక్రమించి పౌల్ట్రీ వేస్ట్ వినియోగిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు సంబంధిత యూనిట్లపై కఠిన చర్యలు అమలు చేస్తామని మత్స్యశాఖ అధికారులు హెచ్చరించారు. ఇటీవల తాళ్లపూడి పంచాయతీలోని ఇద్దరు రైతులు కోళ్ళ వ్యర్థాలు ఉపయోగించడంతో 4000 జరిమానా విధించి పవర్ డిస్కనెక్ట్ చేసినట్లు జెడి శాంతి వెల్లడించారు. ముత్తుకూరు మండలంలోని ఆక్వా రైతులు, నిర్వాహకులు చట్టాలకు అనుగుణంగా సాగు చేపట్టి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అధికారులు కోరారు.

# “విద్యార్థులలో” “కళానైపుణ్యం” వెలికి తీయడమేప్రధాన లక్ష్యం





డైట్ కళాశాలలో భాషా దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు

విద్యార్థులలో కళా నైపుణ్యాలను వెలికి తీయడమే ప్రధానలక్ష్యమనిజిల్లా విద్యాశాఖ అధికారి

ఇందుకూరుపేట ఫిబ్రవరి 25

డా.ఆర్ బాలాజీ రావు పేర్కొన్నారు.మండలంలోని పల్లిపాడు డైట్ కళాశాలలో బుధవారం భాషాదినోత్సవం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వపాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష జిల్లా విద్యాశాఖప్రభుత్వ డైట్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల , మండల జిల్లా స్థాయిలో లాంగ్వేజ్ ఫెస్టివల్ జరుగుతుంది. జిల్లాస్థాయిలో డైట్ కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 44 పాఠశాలల ద్వారా 380 మంది విద్యార్థులు 5 భాషలలో 2 కేటగిరీల లో6 విభాగాలలో విజయం సాధించిన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో డైట్ సీనియర్ అధ్యాపకులు ఎల్ నటరాజమూర్తి ఉపన్యాసకులు టి ఉమామహేశ్వరి ఏ విజయ్ కుమార్ కే.వి.రామయ్య, చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అలాగే మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 25

బంగారుపాళ్యం మండల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 03 గురికి 10,000 చొప్పున 30,000/- రూ. మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 12మందికి 1,000 చొప్పున 12,000/- రూ మొత్తం 42,,000/- రూ జరిమానా విధించినట్లు బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి,ఐపీఎస్ ఆదేశాల మేరకు పలమనేరు సబ్ డివిజన్ డి.ఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో బంగారుపాళ్యం మండలంలో మంగళవారం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఇద్దరు(03) పట్టుబడగా, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ 12 మంది పట్టుబడ్డారు వీరిని బుధువారం చిత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టుకు హాజరుపర్చగా,జడ్జి మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు ఒక్కొక్కరికి 10,000 రూపాయల చొప్పున మొత్తం 30,000/- రూపాయలు జరిమానా విధించారు. అదేవిధంగా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 12 మందికి ఒక్కొక్కరికి 1,000 రూపాయల చొప్పున 12,000/- రూపాయలు జరిమానా విధించారు. మొత్తం 42 ,000/- రూపాయల జరిమానా విధించడం జరిగిందిబంగారుపాళ్యం ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు అలాగే రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని, అటువంటి నియమాలు పాటించకపోతే భారీ జరిమానాలు,శిక్షలు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడపడం ప్రమాదకరమైన చర్యగా ఇది తమ ప్రాణాలకు మరియు ఇతరుల ప్రాణాలకు భయానక ప్రమాదం అని తెలిపారు సెక్షన్ 185 ప్రకారం, మద్యం సేవించి వాహనం నడపడం పై మొదటిసారి రూ. 10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష, రెండవసారి నేరం చేస్తే రూ. 15,000 లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు తెలిపారు

# ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్

వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా లక్కిరెడ్డిపల్లి మండలానికి అన్ని చెరువులకు నీటిని నింపుతాం

మామిడితోటలు , వాటర్షెడ్ పనులు, చెక్ డాంలను, డకోటా గుంతలను పరిశీలించినా కలెక్టర్

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 25



అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోని అప్ప కొండయ్య గారిపల్లి, దిన్నిపాడు, కోనంపేట లక్కిరెడ్డిపల్లి పంచాయతీలలో ఈరోజు కలెక్టర్ నిశాంత్ కుమార్ పర్యటించారు. మామిడి తోటలను వాటర్ షెడ్ పనులు, చెక్ డాంలను డకోట గుంతలను పరిశీలించారు. ఎస్ సి హాస్టల్స్ ను తనికి చేశారు.వెలిగళ్ళు ప్రాజెక్టు నుంచి లక్కిరెడ్డిపల్లి మండలానికి అన్ని చెరువులకు నీటి నింపేందుకు ప్రణాళిక రూపొందించి అధికారుల ద్వారాముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లటా మన్నరు ప్రెస్ మీట్ లో విలేకరులకు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. దొర్రిచెరువు లోనికి వెలిగళ్ళు నుంచి నీటిని కాలువ నుంచి నీటిని నింపిన విధానాని పరిశీలించారు. వరి పైరు పై రైతులు శ్రద్ధచూపరాధన్నారు. ఈ ఏడాది మామిడి లో మంచి దిగుబడు రావచ్చని అధికారులు ఆయన ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఉపాధి లో మామిడి చెట్లు ఇవ్వడం రైతులకు అందించడం వల్ల రైతుకు లాభసాటి ఉంటుందని అధికారులు తెలియచేశారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంగన్వాడి 1 సెంటర్లో పిల్లలను తూకాలను వారికి పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారో లేదా అని అంగన్వాడీ వర్కర్లను అడిగి తెలుసుకున్నారు. మేనుప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారా లేదా మినరల్ వాటర్ ఎల్ఈడి టీవీ ని విద్యార్థులకు కల్పించాలనిబ్ వార్డెన్ లకు సూచిం చారు. బాత్రూములను పరిశీలించారు పాత బిల్డింగును రిపేరు చేయించాలని. వార్డెన్ జనార్ధన్ శివకుమార్. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లే రోడ్డు సిమెంట్ రోడ్డును, ఆసుపత్రి ప్రాంగణాన్ని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. ఆస్పత్రి అభివృద్ధి చైర్మన్ వెంకట రామరాజు ప్రభుత్వ ఆసుపత్రికి రావాల్సిన సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వైద్య సదుపాయం కల్పించాలని మెడికల్ ఆఫీసర్ విష్ణు ప్రసాద్ సులోచన , ఉమ డాక్టర్లకు సలహా ఇచ్చారు . అధికారులను దృష్టికి తీసుకొచ్చారుఉద్యానవన జిల్లా అధికారి పి డి వెంకటరత్నం, తాసిల్దార్ క్రాంతి కుమార్, ఈ ఓ ఆర్ డి లు ఉషారాణి, శివప్రసాద్, టిడిపి ఇన్చార్జ్ మదన్మోహన్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ డాక్టర్ షఫి నాయక్, శివప్రసాద్, ఏపీఓ తిరుపాలు, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున, రాజశేఖర, ఎం ఆర్ ఐ రమేష్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు నాగమణి , అనీషా, నాగ మణి, ఐసిడిఎస్ జహరాభి, పి డి హైమవతి పాల్గొన్నారు.

# హీరోయిన్ షాకింగ్ కామెంట్స్



శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా నటిస్తున్న హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నయన్ సారిక సినిమా విశేషాలు పంచుకున్నారు. 'ఇందులో చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. నా క్యారెక్టర్‌కి చాలా షేడ్స్ వుంటాయి. కొంచెం ఫీమేల్ డామినేటింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ ఆఫ్‌లో అబ్బాయిలకి కాస్త చిరాకు కలిగిస్తుంది. కానీ దానికి కారణం ఏమిటో సెకండ్ హాఫ్‌లో రివీల్ అయిన తర్వాత ఆ క్యారెక్టర్‌ని అందరూ అర్ధం చేసుకొని, ఇష్టపడతారు. టీజర్‌లో చూసిన కొన్ని సీన్స్ క్యారెక్టర్ కోసం కథ కోసం చాలా ఇంపార్టెంట్. ఇద్దరు లెక్చరర్స్ మధ్య జరిగే ప్రేమ కథ. స్టూడెంట్స్, యూత్ చాలా బాగా కనెక్ట్ అవుతారు. ప్రేక్షకులను నవ్వించడం నిజంగా కష్టం. విష్ణుకి ఆ కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా వచ్చేస్తుంది. ఆయనతో వర్క్ చేయడం వెరీ ఫన్ జర్నీ' అని తెలిపింది. ఇంకా తన డ్రీమ్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. నాకు రాజమౌళి సినిమాలో పనిచేయాలని ఉంది. ఆయన సినిమాలో చేయడం నా డ్రీం ప్రాజెక్టుగా భావిస్తున్నా అని అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. నేను లాయర్ కావాలనుకున్నాను. కానీ నాకు సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండేది. ఆ ఇష్టమే నా కెరియర్‌గా మారింది. నటన విషయంలో నేను చాలా హ్యాపీగా ఉన్నాను అని తెలిపింది.



# బ్రహ్మగిరుల్లో నిధి అన్వేషణ

నాగచైతన్య నిధి అన్వేషకుడి పాత్రలో నటిస్తున్న మిథికల్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకుడు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. ఫస్ట్‌గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇందులో నాగచైతన్య ఓ చీకటి గుహలో నిలబడి చేతిలో ఆయుధం,క్లైంబింగ్ గేర్‌తో సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ సినిమాలో నాగచైత్య ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపించనున్నారు. బ్రహ్మగిరి పర్వతాల్లో నిధి అన్వేషణ కోసం అతను చేసే సాహసాలు, ఈ క్రమంలో ఆయనకు పరిచమయ్యే ఓ మార్మిక ప్రపంచం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుందని, ఈ సినిమా కోసం నాగచైతన్య ప్రత్యేక శిక్షణ తీసుకొని శారీరకంగా మరింత దృఢంగా తయారయ్యారని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, నిర్మాతలు: బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ బి, దర్శకత్వం: కార్తీక్ దండు.

# ఎమోషనల్ జర్నీగా 'మేడ్ ఇన్ కొరియా'




ప్రియాంక మోహన్, దక్షిణ కొరియా నటుడు పార్క్ హై-జిన్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. తమిళనాడులోని ఒక చిన్న పట్టణానికి చెందిన శెన్బాకి దక్షిణ కొరియాకు వెళ్లాలని గొప్ప కల ఉంది. ఆ కల నిజమవుతున్న ప్రయాణాన్ని చూపించే ఈ సినిమా మార్చి 12న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రా.కార్తిక్ మాట్లాడుతూ.. "కొరియన్, తమిళ సంస్కృతుల మధ్య ఉన్న చారిత్రక అనుబంధాలు నాకు ఎంతో ఆసక్తిని కలిగించాయి. అదే ప్రేరణతో ఈ కథను రూపొందించాను. 'మేడ్ ఇన్ కొరియా' హత్తుకునే స్లైస్-ఆఫ్-లైఫ్ చిత్రం. భాషల్ని దాటి ప్రపంచ సంస్కృతులను కలుపుతున్న కథలను ప్రోత్సహించిన నెట్‌ఫ్లిక్స్‌కు ధన్యవాదాలు' అన్నారు. తన పాత్ర గురించి ప్రియాంక మోహన్ మాట్లాడుతూ.. "శెన్బా కలలు ఆశ్చర్యం, ఆసక్తి నుంచి పుట్టినవి. కథ మొదట వినగానే నాకు ఆ పాత్రతో బలమైన అనుబంధం ఏర్పడింది. నెట్‌ఫ్లిక్స్ చిత్రంలో భాగం కావడం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోంది' అన్నారు. కాగా.. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ 'శెన్బా' పాత్రలో కనిపిస్తూ ఎమోషనల్ జర్నీని ఎంతో సహజంగా ఆవిష్కరించింది. 'స్క్విడ్ గేమ్' ఫేమ్ దక్షిణ కొరియా నటుడు పార్క్ హ్యే-జిన్‌తో పాటు నో హో-జిన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



# జాగ్రత్త పడకపోతే ఏమీ మిగలదు!

'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అనే మాట చిత్ర పరిశ్రమలో బాగా వినిపిస్తుంటుంది. ప్రత్యేకించి హీరోయిన్ల విషయంలో ఈ మాటని ఇంకాస్త ఎక్కువగా వాడుతుంటారు. హీరోయిన్ తమన్నా కూడా ఇదే విషయాన్ని ఫాలో అవుతున్నారు. "నటీనటులకు దూరదృష్టి అవసరం. లేదంటే మనకంటూ చివరకు ఏమీ మిగలదు?" అని చెబుతున్నారామె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడుతూ-- "నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలి రోజుల్లో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నగారే చూసుకునేవారు. రియల్ ఎస్టేట్, జ్యువెలరీ బిజినెస్ వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం నేర్పించడంతోపాటు మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుతం నేను రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతోపాటు ఇతర రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. భవిష్యత్తులో అవే నాకు ఉపయోగపడతాయి. ఇండస్ట్రీలో ప్రతి శుక్రవారం ఒకరి తలరాత మారిపోతూ ఉంటుంది. అందుకే అవకాశాలు ఉన్నప్పుడే సంపాదించిన డబ్బును సరైన మార్గాల్లో ఆదా చేసుకోవాలి. గ్లామర్ ఉన్నప్పుడే భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు. కెరీర్ ముగిశాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే... ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్నారు తమన్నా. 'వ్వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, రేంజర్, ఐపీఎస్ మారియా, వి. శాంతారామ్, రాగిణి 3, నో ఎంట్రీ 2, బోలే చూడియా' వంటి హిందీ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి.




# రెండో రిలీజ్‌లోనూ రెచ్చిపోతున్న అతడు

సూపర్ స్టార్ మహేష్ బాబు సినీ ప్రస్థానంలో క్లాసిక్ చిత్రాలలో ఒకటిగా నిలిచిపోయిన వాటిలో 'అతడు' ఒకటి. 2005లో విడుదల అయిన ఈ మూవీ బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద నెంబర్లను రాబట్టలేకపోయినా ఎంతో మంది ప్రేక్షకుల హృదయాలను మాత్రం గెలుచుకుంది. గత కొద్దికాలంగా తెలుగు సినిమా పరిశ్రమకు సంబంధించిన ఎన్నో సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అలాగే రీ రీ రిలీజ్ లు కూడా చేస్తున్నారు. అందులో కొన్ని సినిమాలకు మంచి కలెక్షన్లు దక్కుతున్నాయి. ఇక మహేష్ నటించిన 'అతడు' సినిమాను కూడా కొంతకాలం క్రితం రీ రిలీజ్ చేశారు. అప్పుడు ఈ క్లాసిక్ కి మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇక ఇప్పుడు ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28వ తేదీన రీ రీ రిలీజ్ చేయనున్నారు. దానికి కూడా అద్భుతమైన రెస్పాన్స్ జనాల నుండి లభిస్తుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టికెట్ బుకింగ్స్ బుక్ మై షో లో ఓపెన్ అయ్యాయి. ఇలా ఓపెన్ అయ్యాయో లేదో అలా ఈ సినిమా ట్రేండింగ్లోకి వచ్చేసింది. మహేష్ అభిమానులు ఈసారి కూడా 'అతడు' గట్టిగానే వసూళ్లను రాబడుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్గా నటించగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించాడు. సోనూసూద్, ప్రకాష్ రాజు, కోటా శ్రీనివాసరావు, బ్రహ్మానందం, సునీల్, అజయ్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందించాడు. జయభేరి బ్యానర్లో ప్రముఖ నటుడు మురళీమోహన్ ఈ చిత్రాన్ని నిర్మించాడు.